ఓం షిరిడివాసాయ విద్మహే । ద్వారకామాయి ధీమహి
తన్నో సాయినాథః ప్రచోదయాత్
ఓం గురుదేవాయ విద్మహే । పరబ్రహ్మణే ధీమహి
తన్నో గురుః ప్రచోదయాత్
ఓం జ్ఞానానందాయ విద్మహే । సచ్చిదానందాయ ధీమహి
తన్నో సద్గురుః ప్రచోదయాత్
ఓం మోహనరాయ విద్మహే। గురుదేవాయ ధీమహి
తన్నో గురుః ప్రచోదయాత్

ఓం అఖిలాండకోటి బ్రహ్మాండనాయకా రాజాధిరాజా, యోగిరాజ పరబ్రహ్మ శ్రీ సచ్చిదానంద సమర్థ సద్గురు శ్రీసాయినాథ మహరాజ్‌కిజై
ద్వారకామాయికి జై శ్రీ గురుదేవదత్త కీ జై

శాంతి మంత్రములు

ఓం సర్వేషాం స్వస్తిర్భవతు । సర్వేషాం శాంతిర్భవతు
ఓం సర్వేషాం పూర్ణం భవతు. శాంతిః శాంతిః శాంతిః

ఓం అసతోమా సద్గమయ । తమసోమా జ్యోతిర్గమయ
మృత్యోర్మా అమృతంగమయ ఓం శాంతిః శాంతిః శాంతిః

ఓం సహనా వవతు । సహనౌ భునక్తు సహవీర్యం కరవావహై
తేజస్వినావధీతమస్తు । మావిద్విషావహై ఓం శాంతిః శాంతిః శాంతిః

ఓం పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్ పూర్ణముదచ్యతే
పూర్ణస్య పూర్ణమాదాయ,పూర్ణమేవాఽవశిష్యతే
ఓం శాంతిః శాంతిః శాంతిః

మహామృత్యుంజయ మంత్రము

ఓం త్ర్యంబకం యజామహే సుగంధిం పుష్టివర్ధనం
ఉర్వారుక మివ బంధనాత్ మృత్యోర్ముక్షీయ మా ఽ మృతాత్ (3సార్లు
ఓం శాంతిః శాంతిః శాంతి (సుగంధముతో అలరారుచు సర్వజీవరాసులను పరిపోషించు చున్న త్రినేత్రుడైన పరమశివుని పూజించుచున్నాము. దోసపండు దోసతీగనుండి విడువడునట్లు

నా అనుమతి లేనిదే ఎవరూ ఈ షిరిడీని దర్శించలేరు

ఆ దైవము మమ్ము మృత్యువు నుండి అమృతతత్త్వమునకు గొని పోవునుగాక.)

క్షమాపణ శ్లోకములు

కాయేన వాచా మనసేంద్రియైర్వా
బుద్ధ్యాత్మనావా ప్రకృతే స్స్వభావాత్
కరోమి యద్యత్సకలం పరస్మై
నారాయణాయేతి సమర్పయామి
కరచరణ కృతం వాక్కాయజం
కర్మజంవా శ్రవణ నయనజం వా,
మానసం వాఽ పరాధమ్ విహిత మవిహితంవా
సర్వమేతత్ క్షమస్వ జయజయ కరుణాబ్దే శ్రీ ప్రభో సాయినాథ ॥

శ్రీ సాయినాథ మహరాజ్‌కి జై

శ్రీ సాయి ఊదీ ధారణ

మహాగ్రాహపీడాం మహోత్పాతపీడాం మహారోగ పీడాం మహాతీవ్రపీడాం
హరత్యాశుతే ద్వారకామాయి భస్మం నమస్తే గురుశ్రేష్ఠ సాయీశ్వరాయ
శ్రీకరం నిత్యం శుభకరమ్ దివ్యం పరమ పవిత్రమ్
మహాపాపహరం బాబా విభూతిం ధారయామ్యహమ్
పరమం పవిత్రం బాబా విభూతిం పరమం విచిత్రం లీలా విభూదిం
పరమార్థ ఇష్టార్థ మోక్షప్రదాతం బాబా విభూతిం యిదమాశ్రయామి

శ్రీసాయి విభూదిం యిదమాశ్రయామి
శ్రీ నారాయణవాసుదేవ సచ్చిదానంద సమర్థసద్గురు శ్రీసాయినాథ
మహరాజ్‌కి జై, ద్వారకామాయి కీ జై, శ్రీ గురుదేవదత్త కీ జై
శ్రీ గురుదేవులు ఆదిపూడి మోహనరావు మహరాజ్‌కి జై
సర్వేజానాః సుఖినోభవంతుః
(అఖండ జపయజ్ఞం సంపూర్ణం)
(సాష్టాంగ నమస్కారము, ప్రసాదవితరణ)

నా చరిత్రను ఎవరు ఎక్కడ నిత్యం పారాయణ చేస్తారో అక్కడే నా నివాసము.

గురుదేవుల శిష్యులకు మాత్రమే ఓం శ్రీ మోహన గురుభ్యోనమః

గురుదేవులు శ్రీ ఆదిపూడి మోహనరావుగారి

అష్టోత్తర శతనామావళి

1. ఓం గురభ్యోనమః
2. ఓం ఆత్మస్వరూపాయ నమః
3. ఓం సాయిరామంశ సంభుతాయ నమః
4. ఓం లక్ష్మీకాంత యోగీంద్ర ప్రియశిష్యాయ నమః
5. ఓం ఆదిపూడి వంశరత్నాయ నమః
6. ఓం సుబ్బమ్మా, నాగభూషణోద్భవాయ నమః
7. ఓం మోహనరామాయ నమః
8. ఓం సానగఋషి గాత్రాష్భవాయ నమః
9. ఓం అఖండసాయినామా కోటిపారాయణాయ నమః
10. ఓం సూక్ష్మరూపవే నమః
11. ఓం సాయినాథ ప్రియాయై నమః
12. ఓం శ్రీ సాయిరామ ప్రియపుత్రాయ నమః
13. ఓం మహాజ్ఞానినే నమః
14. ఓం శ్రీ సాయిరాం జపయజ్ఞ పరాయణాయ నమః
15. ఓం శ్రీ దత్తాత్రేయ పాదుకా ప్రతిష్ఠితాయ నమః
16. ఓం దుర్గాంబా హృదయ నివాసాయ నమః
17. ఓం నిత్యసాయి జపయజ్ఞ దీక్షాయ నమః
18. ఓం శిష్యకోటి మనోనివాసాయ నమః
19. ఓం సాయివిగ్రహ ప్రతిష్ఠాతాయ నమః
20. ఓం భక్తార్తిహరాయ నమః
21. ఓం భక్తకోటి పూజితాయ నమః
22. ఓం లోకహితార్థినే నమః
23. ఓం సాయి లోకనివాసాయ నమః
24. ఓం లోకారాధ్యాయ నమః
25. ఓం సాయిమానస విహారాయ నమః

గురువునందు సంపూర్ణ విశ్వాసముంచుము, అదే నిన్ను భగవంతుని దరి చేర్చును.

26. ఓం అనంతమహా మహిమోపేతాయ నమః
27. ఓం శ్రీ సాయిరాం నామసంతుష్టాయ నమః
28. ఓం శ్రీసాయిరాం నామకోటి స్థూపప్రతిష్ఠాతే నమః
29. ఓం భక్తమార్గ దర్శినే నమః
30. ఓం దత్తాత్రేయ స్తోత్ర ప్రియయ నమః
31. ఓం సర్వదుఃఖ హరాయై నమః
32. ఓం శ్రీ సాయిరాం శబ్దార్ధ స్వరూపాయ నమః
33. ఓం మాతా పితృస్వరూపాయ నమః
34. ఓం ప్రపుల్ల వదనాయై నమః
35. ఓం ఆనందవీక్షణాయ నమః
36. ఓం శతృసంహారాయ నమః
37. ఓం దృఢసంకల్పాయ నమః
38. ఓం దరహాస వదనాయ నమః
39. ఓం భక్తకోటి సుఖకాంక్షితాయ నమః
40. ఓం సాయినామ సంకీర్తన ప్రియాయ నమః
41. ఓం శ్రీ వైకుంఠ నివాసానయ నమః
42. ఓం సాయి ప్రాతఃస్మరణ సంతుష్టాయ నమః
43. ఓం నాగశాయి రూపాయ నమః
44. ఓం సాయిపీఠికా నిలయాయ నమః
45. ఓం శివనామ ప్రియాయ నమః
46. ఓం మోక్ష ప్రదాయ నమః
47. ఓం సాయి సత్సంగవ్రతాయ నమః
48. ఓం సదా ఆధ్యాత్మిక చింతనాయ నమః
49. ఓం ఆధ్యాత్మిక కేంద్రస్థాపనాయ నమః
50. ఓం శ్రీసాయి సచ్చరిత్ర సారాంశగళాయ నమః
51. ఓం అత్యంత కరుణా మూర్తయేనమః
52. ఓం కల్మష హరాయ నమః
53. ఓం సమాధి స్థితాయ నమః
54. ఓం ప్రదక్షిణ ప్రియాయ నమః

నా నామమును సదా ఉచ్ఛరించువాడు తన గమ్యమును సులభంగా చేరును.

55. ఓం షిర్డీ పురాధీశ్వరసన్నిధానాయ నమః
56. ఓం నిత్యాదాన నిరతాయ నమః
57. ఓం మనశ్శాంతి ప్రదాత్రే నమః
58. ఓం రోగార్తి హరాయ నమః
59. ఓం సాయిప్రసంగ కుతూహలాయ నమః
60. ఓం సాయితత్త్వప్రచారాయ నమః
61. ఓం పుణ్యమూర్తయే నమః
62. ఓం కులాతీత మతాతీతాయ నమః
63. ఓం పూర్ణమూర్తయే నమః
64. ఓం కారణజన్మనే నమః
65. ఓం అనన్యశక్తయే నమః
66. ఓం అతిపవిత్రాయ నమః
67. ఓం లోక హితైక కాంక్షితే నమః
68. ఓం మృత్యుహరాయ నమః
69. ఓం సన్మార్గదర్శినే నమః
70. ఓం అమృతభాషిణే నమః
71. ఓం సాయి విభూతి ప్రదాత్రే నమః
72. ఓం భక్తపాప వినాశకాయ నమః
73. ఓం ఔదుం బరవృక్ష వినాసాయ నమః
74. ఓం జ్యోతి స్వరూపాయ నమః
75. ఓం ద్వారకామాయి హృదయవిహారిణే నమః
76. ఓం శ్రీమద్గృహ నివాసాయే నమః
77. ఓం సాయినామా మృతపానాయ నమః
78. ఓం మానవాతీతాయ నమః
79. ఓం మహామనిషిణే నమః
80. ఓం సాయిరాం శరణ బిరుదాంకితాయ నమః
81. ఓం భక్తవశ్యాయ నమః
82. ఓం భక్త రక్షణ దీక్షా కంకణయ నమః
83. ఓం సద్వంశ సంభూతాయ నమః

కేవలము మూడున్నర మూరల దేహములో నేను షిర్డీలోనే ఉన్నానని అనుకోనే వారు నన్ను నిజంగా చూడనట్లే.

84. ఓం సాయి చరణ సేవా సక్తాయ నమః
85. ఓం సాయిరూపాంతరాయ నమః
86. ఓం దత్తాత్రేయ ప్రియపుత్రాయ నమః
87. ఓం మహాలక్ష్మి రూపాయ నమః
88. ఓం దుర్గాపూజిత ప్రేరణాయ నమః
89. ఓం సకల జనసుఖ కాంక్షితా నమః
90. ఓం పుణ్యలోక విలోచనాయ నమః
91. ఓం సాయి నామహోమ వ్రతాసక్తాయ నమః
92. ఓం సాయి భక్త వీక్షణాయ నమః
93. ఓం సాయి స్వప్న దర్శినే నమః
94. ఓం సాయిరాం స్వరూపాయ నమః
95. ఓం ఏకాహ నామ సంతుష్టాయ నమః
96. ఓం సదా సాయిలీలామృతాహారాయ నమః
97. ఓం సాయి ప్రత్యక్ష దర్శినే నమః
98. ఓం నిజభక్త రక్షణాయ నమః
99. ఓం వాంఛి తీర్థప్రదాయ నమః
100. ఓం కలియుగ సాయి అవతారాంశాయ నమః
101. ఓం మితభాషిణే నమః
102. ఓం అమితతేజో మూర్తయే నమః
103. ఓం మాతా పితృ గురు దేవతాస్వరూపాయ నమః
104. ఓం సకలజీవకోటి హితార్థినే నమః
105. ఓం శ్రీమత్ హృదయనివాసాయ నమః
106. ఓం సాయి సత్సంగమధ్య స్థాయనమః
107. ఓం ఆదిపూడి మోహనగురురాయాయ నమః

గురుదేవులు శ్రీ ఆదిపూడి మోహనరావు మహారాజ్‌కి జై


శ్రీ గురుధ్యానమ్

ఆనందమానందకరం ప్రసన్నం జ్ఞాన స్వరూపం నిజబోధియుక్తిం
యోగీంద్ర మీడ్యం భవరోగవైద్యం శ్రీమద్గురుం నిత్యామహాం నమామి

ఊదీధారణవల్ల మానసిక క్లేశాలు (రుగ్మతలు) మటుమాయమవుతాయి.

శ్రీ గురుదేవుల మేలుకొలుపు

మేలుకో గురుదేవ మేలుకో మేలుకుని మమ్మేలుకో
ఆదిపూడి మోహన సాయిరామా మేలుకో ॥మే॥
సాయినామములోని హాయినీ తెలిపిన
దత్తస్తోత్రములతో దుఃఖములబాపిన
అఖండసాయినామకోటి పారాయణా మేలుకో ॥మే॥
నీ అడుగుజాడల నడుచు శిష్యకోటికిని
సాయి సంపదనెంతో సమకూర్చినిచ్చావు
ఓం శ్రీసాయిరామాంశ సంభూతా మేలుకో ॥మే॥
హృదయమందిరమందు గురువై నిలిచావు
సూక్ష్మరూపంబుతో వెన్నంటి కాచేవు
"ఓం శ్రీసాయిరాం" శబ్దార్థస్వరూపా మేలుకో ॥మే॥
ఉదయభానుడల్లదే ఉదయించుచున్నాడు
శిష్యకోటియెల్ల అరుదెంచియున్నారు
హృదయ కుసుమాల పూజలందుకొన మేలుకో ॥మే॥
దివ్వెలై నీసన్నిధానాన వెలిగేము
పూవులై నీ పాదపద్మాల వ్రాలేము
ఆనందబాష్పాభిషేకంబు చేసేము మేలుకో ॥మే॥
నిత్యంబు నీ మేలుకొలుపు చదివినచో
సత్యంబు రావోయి ఏ వ్యాధి పీడలు
వ్యర్థంబు చేయకీ ✶ తాడువాయిమాట మేలుకో ॥మే॥
✶ ఇంటిపేరు చెప్పుకొనవలయును)



మహాత్ములకు దక్షిణ నొసగుట వలన పూర్ణవైరాగ్యము కలుగుతుంది.

శ్రీదత్తాత్రేయ స్తవమ్

శ్రీనారద ఉవాచ :-

ఓం జటాధరం పాండురంగం శూల హస్తం కృపానిధిం ।
సర్వరోగహరం దేవం దత్తాత్రేయ మహం భజే॥

జగదుత్పత్తి కర్త్రేచ స్థితి సంహార హేతవే ।
భవపాశవిముక్తాయ దత్తాత్రేయ నమోస్తుతే ॥

జరాజన్మ వినాశయ దేహాశుద్ధి కరాయచ ।
దిగంబర దయామూర్తే దత్తాత్రేయ నమోస్తుతే ॥

కర్పూరకాంతి దేహాయ బ్రహ్మమూర్తి ధరాయచ ।
వేదశాస్త్ర పరిజ్ఞాయ దత్తాత్రేయ నమోస్తుతే ॥

హ్రస్వదీర్ఘ కృశస్థూల నామ గోత్ర వివర్జితః।
పంచ భూతైక దీప్తాయ దత్తాత్రేయ నమోస్తుతే ॥

యజ్ఞభోక్త్రేచ యజ్ఞాయా యజ్ఞరూప ధరాయచ ।
యజ్ఞప్రియాయ సిద్ధాయ దత్తాత్రేయ నమోస్తుతే ॥

అదౌబ్రహ్మహరిర్మధ్యేఽ ప్యంతే దేవస్సదాశివః।
మూర్తిత్రయ స్వరూపాయ దత్తాత్రేయ నమోస్తుతే ॥

భోగాలయాయ భోగాయ యోగ్యయోగ్యాయ ధారిణే ।
జితేంద్రియ జితజ్ఞాయ దత్తాత్రేయ నమోస్తుతే ॥

దిగంబరాయ దివ్యాయ దివ్యరూప ధరాయచ ।
సదోదిత పరబ్రహ్మ దత్తాత్రేయ నమోస్తుతే ॥

జంబూద్వీపే మహాక్షేత్రే మాతాపుర నివాసినే ।
జయ మావసతాందేవ దత్తాత్రేయ నమోస్తుతే ॥

భిక్షాటనం గృహేగ్రామే పాత్రం హేమ మాయంకరే
నానాఽస్వాద్యమయా భిక్షా దత్తాత్రేయ నమోస్తుతే ॥

మన సంకల్ప వికల్పాలు రెండూ నశించి పోవాలంటే సద్గురు ధ్యానము చేయాలి.

బ్రహ్మజ్ఞానమయా ముద్రా వస్త్ర మాకాశ భూతలే ।
ప్రజ్ఞాన ఘన భోధాయ దత్తాత్రేయ నమోస్తుతే ॥

అవధూత సదానంద పరబ్రహ్మస్వరూపిణే
విదేహదేహరూపాయ దత్తాత్రేయ నమోస్తుతే॥

సత్యరూప సదాచార సత్యధర్మ పరాయణ
సత్యాశ్రయ పరోక్షాయ దత్తాత్రేయ నమోస్తుతే

శూలహస్త గదాపాణే వనమాల సుకంధర ।
యజ్ఞ సూత్రధర బ్రహ్మన్ దత్తాత్రేయ నమోస్తుతే ॥

క్షరాక్షర స్వరూపాయ పరాత్పర తరాయచ ।
దత్తముక్తి పరం స్తోత్రం దత్తాత్రేయ నమోస్తుతే॥

దత్తవిద్యాయ లక్ష్మీశ దత్తస్యాత్మ స్వరూపిణే ।
గుణ నిర్గుణ రూపాయ దత్తాత్రేయ నమోస్తుతే ॥

శత్రునాశకరం స్తోత్రం జ్ఞాన విజ్ఞాన దాయకమ్
సర్వపాప ప్రశమనం దత్తాత్రేయ నమోస్తుతే ॥

ఇదం స్తోత్రం మహిద్దివ్యం దత్తప్రత్యక్ష కారకమ్ ।
దత్తాత్రేయ ప్రసాదాచ్చ శ్రీ దత్త శ్శరణం మమ



భక్తుల భక్తి భావాన్ని అనుసరించే భగవంతుని అనుగ్రహం ఉంటుంది.

శ్రీదత్తాత్రేయాష్టోత్తర శతనామావళి

(ప్రతి నామము ముందు "ఓం" యని చివర "నమః" యని కలిపి చదువవలెను)

ఓం శ్రీదత్తాయ నమః
దేవదత్తాయ
బ్రహ్మదత్తాయ
విష్ణు దత్తాయ
శివ దత్తాయ
అత్రి దత్తాయ
ఆత్రేయాయా
అత్రివరదాయ
అనసూయాయై
అనసూయాసూననే
అవధూతాయ
ధర్మాయ
ధర్మపరాయణాయ
ధర్మపతయే
సిద్ధాయ
సిద్ధిదాయ
సిద్ధిపతయే
సిద్ధి సేవితాయ
గురవే
గురుగమ్యాయ
గురోర్గురుతరాయ
గరిష్ఠాయా
వరిష్ఠాయ
మహిష్ఠాయ
మహాత్మనే
యోగాయ
యోగగమ్యాయ
యోగాదేశకరాయ
యోగపతయే
యోగీశాయ
యోగాధీశాయ
యోగపరాయణాయ
యోగిధ్యేయాంఘ్రి పంకజాయ
దిగంబరాయ
దివ్యాంబరాయ
పీతాంబరాయ
శ్వేతాంబరాయ
చిత్రాంబరాయ
బాలాయ
బాలవీర్యాయ
కుమారాయ
కిశోరాయ
కందర్పమోహనాయ
అర్ధాంగాలింగితాంగనాయ
సురాగాయ
విరాగాయ
వీతరాగాయ
అమృత వర్షణే
ఉగ్రాయ
అనుగ్రరూపాయ
స్థవిరాయ
స్థవీరాసే

సాయిఫోటోకి, ప్రత్యక్షరూపాయినిక భేదములేదు. రెండూ ఒకటేనన్న సత్యము తెలుసుకున్నవాడే నిజమైన జ్ఞాని, భక్తుడు.

శాంతాయ
అఘోరాయ
మూఢాయ
ఊర్ధ్వరేతసే
ఏకవక్త్రాయ
ద్వినేత్రాయ
త్రినేత్రాయ
ద్విభుజాయ
షడ్భుజాయ
అక్షమాలినే
కమండల ధారిణే
శూలినే
డమరుధారిణే
శూలినే
డమరుధారిణే
శంఖినే
గదినే
మునయే
మౌళినే
విరూపాయ
సరూపాయ
సహస్ర శిరసే
సహస్రాక్షాయ
సహస్రబాహవే
సహస్రాయధాయ
సహస్ర పాదాయ
సహస్ర పద్మార్చితాయ
పద్మ హస్తాయ
పద్మపాదాయ
పద్మనాభాయ
పద్మమాలినే
పద్మగర్భారుణాక్షాయ
పద్మకింజల్కవర్చసే
జ్ఞానినే
జ్ఞానగమ్యాయ
జ్ఞాన విజ్ఞాన మూర్తయే
ధ్యానినే
ధ్యాననిష్ఠాయ
ధ్యానస్థిమిత మూర్తయే
ధూళి ధూసరితాంగయ
చందనాలిప్త మూర్తయే
భస్మోద్ధూళిత దేహాయ
దివ్యగంధానులేపినే
ప్రసన్నాయ
ప్రమత్తాయ
ప్రకృష్ఠా రప్రదాయ
అష్ట ఐశ్వర్యప్రదాయ
వరదాయ
వరీయసే
బ్రహ్మణే
బ్రహ్మరూపాయ
విష్ణవే
విశ్వరూపిణే
శంకరాయ
ఆత్మనే
అంతరాత్మనే
పరమాత్మనే
ఓం దత్తాత్రేయాయ నమోనమః

ఆకలితో భగవంతుని అన్వేషించే కన్నా ఆకలితీరాక భగవదన్వేషణ చేయడం మిన్న.

శ్రీ దత్త చాలీసా

1. వల్లభాపురవాస దత్త ప్రభో
భక్తుల కాచే భగవంతా
జగద్గురుడవు నీవయ్య
జగతికి మూలం నీవే నయ్యా ॥

2. అత్రి మహాముని సంకల్పం
అనసూయా దేవితపోబలం
అవనిపైన నీ ఆగమనం
దివ్యమైన నీ విచిత్ర రూపం ॥

3. మునులు దేవతలందఱును
నీ రూపమును దర్శించి
అమితమైన ఆనందమును
పొంది ముక్తులు అయ్యేరయా ॥

4. ప్రణవ స్వరూప ఓ దేవ
వేదములను ప్రబోధించి
జ్ఞానులకే సుజ్ఞానమును
ఒసగి వారల బ్రోచితివి ॥

5. సాధకుడైన సాంకృతికి
అష్టాంగ యోగము బోధించి
యోగుల పాలిటి దైవమవై
యోగి రాజువై నిలిచితివీ ॥

6. బ్రహ్మదేవుని తలపునను
అక్షర పరబ్రహ్మ యోగమును
తెలిపి పునః సృష్టికారణమైన
పరబ్రహ్మవు నీవేనయా ॥

7. మంగళ రూపం దర్శించి
శృంగారముగ భావించి
అంగనలతో నీవుంటివని
భంగపడేనయ్యా దేవేంద్రుడు ॥

8. నీ నిజరూపం తెలియగను
నీ మహిమలను స్మరియింప
నీ కృప వారిపై వర్షించి
నిజ తత్త్వమును తెలిపితివి ॥

9. జంభాసురుని తాకిడికి
తాళగ లేకపోతినని
దేవేంద్రుడునిను ప్రార్థింప
అసురుని ద్రుంచినఅనఘాప్రియా ॥

10. స్మర్తృగామియని తెలిసికొని
దలాదనుడు నినుస్మరియింప
ప్రత్యక్షంబై నిలచితివి
వజ్రకవచము బోధించితివీ ॥

11. కార్తవీర్యుని రక్షించి
సహస్రబాహుల బలమొసగి
అష్టసిద్ధుల నిచ్చితిని
అమిత పరాక్రమ చూపితివీ ॥

12. అశాంతి నొందిరేణుక పుత్రుడు
శాంతికోసమై అలమటించగా
సంవర్త నవధూత రూపమున
శాంతినొసగి బ్రోచితివి ॥

13. శ్రద్ధాభక్తులతో భార్గవ రాముడు
నిన్ను చేరి సేవించగా
త్రిపురా రహస్యం ప్రబోధించిన
త్రిశక్తి రూపుడు నీవేనయ్యా ॥

నాకిస్తానన్న దక్షిణను నా భక్తుడు మరచినప్పుడు దానిని ఏ రూపములో నుండైనా వచ్చి స్వీకరించగలను.

14. మాదాలసా మాత సంకల్పం
అలర్కుడు నిను చేరగనే
యోగ విద్యను తెలిపితివి
యోగీశ్వరునిగ జేసితివి ॥

15. బ్రహ్మరాక్షసుని సాయమున
విష్ణుదత్తుడు నిను చేరగనే
ముప్పుతిప్పులు పెట్టితిని
మురిపెముతో దరిచేర్చితివి ॥

16. విష్ణుదత్తుడు కోరగనే
పితృకార్యమున కొచ్చితివి
సుశీలమ్మ పిలువగనే
అనలుడు-సూర్యుడువచ్చిరయా॥

17. కోరిక లేవియు లేనట్టి
ఆ దంపతులను దీవించి
అద్భుతమైన మంత్రము
నొసగి జనహితకారిని చేసితివి ॥

18. కాశీలో నీ స్నానమట
కొల్హాపురిలో భిక్షమట
చంద్రభాగలో చేతిని కడిగి
తుంగ భద్రలో నీటిని త్రాగి ॥

19. సహ్యాద్రి పురమున వాసమట
మహూరుగడలో నిద్రయట
చిత్రమయానీ సంచారం
యోగీశ్వరేశ్వర చక్రవర్తి ॥

20. కలియుగ మందున శ్రీపాదుడవై
గురుభక్తులను బ్రోచితివి
నరసింహ సరస్వతి స్వామిగ నీవు
గురుభక్తిని ఇల చాటితివి ॥

21. మాణిక్య ప్రభునిగ లీలలుచూపి
స్వామి సమర్థునిగ భక్తులు గాచి
సాయినాథుడై షిరిడీలో
వెలసి ఆశ్రితులను కాపాడితివి ॥

22. నిరంతరము నినుస్మరియింప
విదులుడు పలికిన పలుకులివి
పలికిన వారిని పరిరక్షించు
వల్లభాపుర వాస శ్రీ గురుదత్తా ॥

23. శ్రీ గురు చరితము చదవండీ
సద్గురు శక్తిఏని తెలియండీ !
భక్తితో మీరు కొలవండీ
దత్త దేవ కృప పొందండి ॥

24. మంగళమయ్య గురుదేవా
సచ్చిదానంద సద్గురు దేవా
మంగళ కరుడవు నీవయ్యా
భక్తుల బ్రోవుము శ్రీ గురుదత్తా ॥

శ్రీ సచ్చిదానంద సద్గురు దత్తాత్రేయ మహారాజ్‌కీ జై

నేను నా భక్తుల నుండి దక్షిణ స్వీకరించిన ప్రతి పైసాకు 10 రెట్లు ఇవ్వవలసి యున్నది.

శ్రీ సాయిప్రాతః స్తవం

ప్రాతఃస్మరామి సాయీశ్వర వక్త్రపద్మం
మందగస్మితం మృగ మదాంచిత ఫాలదేశం
ఆకర్ణ దీర్ఘ నయనం మణికిరీటాఢ్యం
బింబాధరం పృథుల వంశిక శోభినాసం॥ 1
ప్రాతర్భజామి సాయీశ్వర బాహుయుగ్మం
భక్తాభిధేయ వరదాభయ దాన మగ్నం
అతిదూర భక్తవిపదాపి విభగ్న నిపుణం
సర్వస్వప్రాణి పరిరక్షణ కార్యలగ్నం॥ 2
ప్రాతర్నమామి సాయీశ్వర పాదకమలం
భక్తేష్టదాననిరతం భవసింధు పోతం
పద్మాంకుశ ధ్వజ సరోరుహలాంఛనాఢ్యం
మందాకినీయమున ప్రాభవిత మంజుపాదం॥ 3
ప్రాతఃస్మరామి సాయీశ్వర పుణ్యమూర్తిం
విశ్వస్యసృష్టి విలయస్థితి హేతుభూతిం
ఆశ్రిత్యలోక సమస్త దుఃఖాపహార్తిం
హరిజీసనాది యల్లాదిక దేవమూర్తిం॥ 4
ప్రాతర్వదామి సాయీశ్వర పుణ్యనామం
నానావతార హృత భూమిభరం కృతాంతం
నామాదిభేద రహితం చ వికార శూన్యం
సాయీతి సాయిరామేతి చ వికార శూన్యం
సాయీతి సాయిరామేతి సద్గురోరేతి సతతం॥ 5
య శ్లోక పంచకమిదం శ్రీ సాయినాథాః
భక్త్యాపఠే స్సు సమాహిత మానసాః
తస్మైదదాతి సాయీ ఝుటితి ప్రసన్నః
విద్యాం శ్రియం విపులసౌఖ్య మనంత కీర్తిం॥ 6

(ఈ ప్రాతఃస్తవాన్ని ప్రతిరోజూ ఉదయం నిద్రలేవగానే ఒకసారి పఠించడం వలన- దిన సరి కార్యక్రమాలలో ఆత్మస్థయిర్యం, ఏకాగ్రత, మనశ్శాంతి కలుగుతాయి)

> నా భక్తులు నా స్తుతిని గానం ఎక్కడ చేస్తుంటారో, అక్కడ నేనుంటాను సదా పూర్తిగా జాగురూకుడనై ఉంటాను.

శ్రీ సాయి ప్రాతః స్మరణము

ప్రాతస్స్మరామి నిజభక్త మనోఽబ్జ సూర్యమ్
బ్రహ్మేశ విష్ణుపరమాకృతి తత్త్వసారమ్
అదృష్ట శూన్యవీయ దాకర కాంతి పూరం
సాయి ప్రభుం త్రిభువనావన సార్వభౌమమ్
ప్రాతర్భజామి భవకానన వీతిహోత్రం
జిజ్ఞాసులోక పరిసేవిత ధర్మసూత్రమ్
కారుణ్యదృష్టి పరికల్పిత రూపచిత్రం
సాయిప్రభుం త్రిభువనావన సార్వభౌమమ్
ప్రాతర్నమామి గురుబంధుహితాధికోక్తిం
దుఃఖాపనోదన శివంకర భావమూర్తిమ్
సచ్చిత్ప్రమోదరుచి సంపదుదార కీర్తిం
సాయిప్రభుం త్రిభువనావన సార్వభౌమమ్

శ్రీసాయినాథుని మేలుకొలుపు

1. శ్రీసాయిషిరిడీశయంచునిన్ భక్తితో
ప్రీతిబిలు చుచుంటి మేలుకో!
భాసురాంగ ! శుభాంగ ! భావాన నిన్నెంచి
వర్ణించుచున్నాను మేలుకో ! ॥ శ్రీసాయి ॥
2. ఉదయార్కుడల్లదే ఉదయించుచున్నాడు
ముదముతోడుత సాయి మేలుకో !
శ్రీద్వారకామాయి షిరిడీశయని నిన్ను
చిత్తాన నిల్పితిని మేలుకో ! ॥ శ్రీసాయి ॥
3. చిత్తమందున నిన్ను స్థిరభక్తితో నిల్పి
సేవించుచున్నాను మేలుకో !
తత్తరముగను మాదు చిత్తముల్ హర్షింప
దాసపోషక ! సాయి ! మేలుకో ! ॥ శ్రీసాయి ॥
4. ధరమానవుల యొక్క దండి దుఃఖము మాన్పి
కరుణ బ్రోచెడు దేవ ! మేలుకో !

> ఎవరైతే భగవన్నామాన్ని ప్రేమిస్తారో స్మరిస్తారో వారు నాకు ప్రీతిపాత్రులు.

వరద శ్రీసాయియని శరణుగోరుచు నీకు
వందనం బొసగితిని మేలుకో ! ॥ శ్రీసాయి ॥

5. శ్రీకృష్ణ శివరామ శ్రీదత్త మారుతీ
రూపముల్ గల సాయి మేలుకో !
సృష్టి సంరక్షణా శేషసాయీ
సత్యనారాయణా వినుత మేలుకో ! ॥ శ్రీసాయి ॥
(తమ పేరు చెప్పుకొనవలెను)

శ్రీ సాయిబాబా మేలుకొలుపు

1. శ్రీకరంబైనట్టి క్షీరసాగరవాస
శేషతల్పశయన మేలుకో !
షిరిడీ పురవాస శ్రితజన మందార
శ్రీసాయిబాబా మేలుకో ! ॥బాబా॥

2. సనకాది మునిగణ సన్నుతచారిత్ర
సాధుజనుల బ్రోవ మేలుకో !
భక్తవర్యులెల్ల నరుదెంచి యున్నారు
భక్తితో మిముగొల్వ మేలుకో ! ॥బాబా॥

3. కమలసంభవనుత కరిరాజ రక్షక
కారుణ్య సాగరా మేలుకో !
శరణన్న వారల పరితాపముల బాప
సమయమైయున్నది మేలుకో ! ॥బాబా॥

4. షిరిడీవాస నినుధ్యానించువారల
కరుణతో బ్రోతువు మేలుకో !
నింబవృక్షము నీకు నిలయమై వాటిల్లె
నిర్వికారా సాయి మేలుకో ! ॥బాబా॥

5. పతిత పావననామ పరమ దయాకర
పాలాక్షరూపుడా మేలుకో !
మహిలోన భక్తుల మన్ననలందిన
మారుతీ రూపుడా మేలుకో ! ॥బాబా॥

నా భక్తుల గృహాల్లో అన్నవస్త్రాలకు కొదువుండదు.

6. శరణాగతత్రాణ బిరుదు నీకున్నది
శతమఖవందిత మేలుకో !
వీర్పనాయునిపల్లె నారపరెడ్డియు
వినుతించుచున్నాడు మేలుకో ! ॥బాబా॥
(తమ ఊరిపేరు తమపేరు చెప్పుకొనవలయును)

శ్రీసాయిబాబా సుప్రభాతమ్ - 1

శ్రీ సాయీ! సర్వసాయీశ! పూర్వాసంధ్యా
ప్రవర్తతే ఉత్తిష్ఠ నరశార్దూలా కర్తవ్యం దైవమాహ్నికమ్ ॥ 1
త్రైలోక్య జనసంపూజ్య భక్త రక్షణ తత్పర
ఉత్తిష్ఠోత్తిష్ఠ సాయీశ ఉత్తిష్ఠ కరుణ ప్రభ 2
సాయీశ! దివ్యపురుషా గురుమూర్తి వర్యా
సాయీశ ! సత్యసమతా పరిపాలకార్యా
సాయీశ ! నిత్య కుణా వరుణాలయ్యార్యా!
సాయీశ! సత్యసమతా పరిపాలకార్యా !
సాయీశ! నిత్య కుణా వరుణాలయ్యార్యా!
సాయీశ! దేవగురవే తవ సుప్రభాతమ్ 3
తవ సుప్రభాతం అరవిందలోచనే భవతు
ప్రసన్న ముఖ చంద్రమండలే
విధిశంకరేంద్ర జనాభిరర్చితో షిరిడీంద్ర
చంద్రగురవే దయానిధే ॥ 4
నీ భక్తులెల్లరును ప్రీతి నిను గొల్చుచుండె
ఆకాశసింధు కమలాలమనోజ్ఞ దృష్టే
నీ పాద పూజమాని ఆత్మల నీకు నిచ్చెన్
సాయీశరామ దేవగువరే తవ సుప్రభాతమ్॥ 5
నీ రూపును నామము నెంతో భక్తిన్ గాంచన్
ఆనంద మందిరమునందు నిత్యము నుండున్
నీ భవ్య దివ్యవర శాంతినందు వారేను
సాయీశరామ గురుదేవ తవ సుప్రభాతమ్ 6

అనన్యచింతతో భక్తిపూర్వకంగా నన్ను ఉపాసించే, నాయందే సదా చిత్రంగల భక్తుల యోగక్షేమాలను నేనే వహిస్తాను.

ఈషత్ ప్రపుల్ల నరసీరుహ నారికేళ
పూగద్రుమాది సుమనోహర పాళికామే
ఆవాతి మందానిల సహదీవ్యగంధే
సాయీశరామ సుమనోహర పాళికామే
ఆవాతి మందానిల సహదీవ్యగంధే
సాయీశరీమ దేవగురవే తవ సుప్రభాతమ్ ॥ 7
ఉన్మీలనేత్రయుగ ముత్తమ పంజస్థా
పాత్రావశిష్టం కదలీఫల పాయసాని
భుక్త్వా సలీల మథకేళిశుకాః పఠంతి
షిరిడీరామ గురవే తవ సుప్రభాతమ్ ॥ 8
తంత్రీప్రకర్ష మధురస్వనయా విపంచ్యా
గాయంద నంత చరితం తవ నారోదఽపి
భాషా సమగ్ర మపకృత్క చారురమ్యం
సాయీశరామ ! గురవే తవ సుప్రభాతమ్ ॥ 9
భృంగీనినా ద మకరంద రసామవిద్ధీ
ఝుంకార గీత నినదైః సహసేవనాయ
నిర్యాతుపాంత సరసీ కమలోదరేభ్యః
షిరిడీశరామ గురవే తవ సుప్రభాతమ్ ॥ 10
ఓ దేవ దేవ! నిన్ను జూడ మహప్రియాసన్
నీ భక్తులెల్లరును వచ్చెను వారి జూడన్
నీయాశిషమ్ములిడి వార్నిదయాబ్ధినుంచన్
సాయీశరామ ! గురుదేవ తవ సుప్రభాతమ్॥ 11
పద్మేశమిత్ర శతపత్ర గతాళివర్గాః హర్తుం
శ్రియం కువలయస్య నిజాంగలక్ష్యా
భేరీనినాద మివ బిభ్రతి తీవ్రనాదం
సాయీశరామ ! గురుదేవ తవ సుప్రభాతమ్ ॥ 12
శ్రీమన్నభీష్ట వరదాఖిల దీనబంధో!
శ్రీ సాయినాథ జగదేక దయైకసింధో !
శ్రీ భక్తమానస విభాసిత దివ్యమూర్తే !
శ్రీ షిరిడివాస గురవే తవ సుప్రభాతమ్ ॥ 13

ఎవరి పాపాలు నశించిపోతాయే వారే నన్ను భజించగలుగుతారు.

శ్రీ సాయిబాబా సుప్రభాతమ్ - 2

శ్రీ స్వామి నీ దయను గాంచగనెంతో
నీవారలెల్లరును ప్రీతిన్ నుండెన్
నవ్వారినాత్మను నిల్పుము నీవే
శ్రీ షిరిడీవాస గురవే తవ సుప్రభాతమ్ ॥ 1
నీ పాద పూజలను చేయుచు
నిన్ను భక్తుల్ ఆరాధనలక్ష చేయుచు
మనంబులు వేడ్కంలందన్
ఆ భక్తులన్ గనుచు నీవు జూడుమయ్యా
శ్రీ సాయినాథ! గురుదేవ తవ సుప్రభాత్ ॥ 2
సేవాపరుల్ మరియు సత్యసురూపమూర్తుల్
దేవేశు లెల్లరును నీ గురు నామ మెపుడున్
నోరూర గానమును చేయగ నిల్వమయ్యా
శ్రీ షిరిడీవాస గురువే తవ సుప్రభాతమ్ ॥ 3
దాటీషు నిహగరాజ మృగాదిరాజ
నాగాధిరాజ గజరాజ హయాధిరాజా ః
నీ నామ గానమును చేసి ప్రయాస
నిల్చెన్ సాయీశరామ !గురుదేవతవసుప్రభాతమ్॥ 4
సూర్యేందుభాను బుధవాకృతి కావ్యశౌరి
స్వర్భానుకేతు దివిషిత్పరిషత్ ప్రధానా
త్వద్దాసదాస పరమావది దానదాసా!
సాయీశరామ ! గురుదేవ తవ సుప్రభాతమ్ ॥ 5
నీ యొక్క దివ్యతరమైనది నీ మసీదున్
గానంగ సర్వగురు శాంతిని నెంతో
గాంచుగదయ్య వరభక్తులు ప్రీతిన్
సాయీశరామ! గురుదేవ తవ సుప్రభాతమ్ ॥ 6
త్వత్పాదధూళి భరిత స్ఫురితోత్తమాంగా
స్వర్గాపవర్గ నిరపేక్ష నితాంతరంగా

మీరు నిత్యం సాయి సాయి అంటూ స్మరిస్తూ ఉంటే, నేను మిమ్ములను సప్త సముద్రములు దాటిస్తాను.

కల్పాగమాఽ కలనయాఽ కులతాం
లభంతే సాయీశరామ! గురుదేవ తవ సుప్రభాతమ్॥ 7
అంధుడు నొక్కరుడు నీ కృపగాంచి
యెంతో దివ్యాత్మ దృష్టిగొనె నింకన్ నొక్కడెంతో
ఘోరాఘ కుష్ఠ బాసెను దేవ దేవా
శ్రీ సాయినాథ! గురుదేవ తవ సుప్రభాతమ్ ॥ 8
పోలీలు కోరితివి వాటిని నీకుకూర్చన్
ఆవాదని తాకకన్ నీవును నుండునీ గాక
పోలీలు పైనిగని నేనును గొంటిననవే
శ్రీ సాయినాథ! గురుదేవ తవ సుప్రభాతమ్ ॥ 9
ఈ భూమిపై గలుగు సర్వము బ్రహ్మమంచున్
నీ భక్తులందరికీ బోధను చేయుదయ్యా!
నీవంటి సద్గురువు నెందును జూడమయ్యా! శ్రీ షిరిడీనాథ!
గురుదేవ తవ సుప్రభాతమ్ ॥ 10
ప్రాణాలు వీడెనను వారిని నెంతో జీవింప జేసితిని నీవునుదేవా
నీ వంటి దివ్యుడెట మాకున్ లేడో
శ్రీ షిరిడీనాథ! గురుదేవ తవ సుప్రభాతమ్ ॥ 11
నీ భక్తుల కోర్కెలను తీర్చగ నీవు హస్తాల్
సాచంగ దివ్యమగు తీర్థము ధారగాగన్
జూచెన్గదా ప్రియమైనది వాడున్
శ్రీ సాయినాథ! గురుదేవ తవ సుప్రభాతమ్ ॥ 12
నీ రూపు ఇట్టిదని యెవ్వరు చెప్పలేరో దేవాధిదేవ
సర్వమును నీసేవై యుందో
నీవు కానిదేదీ అణువు లేదని చెప్పనౌనో శ్రీ షిరిడీనాథ!
గురుదేవ తవ సుప్రభాతమ్ ॥ 13
నీలీల లెవ్వరును గాంచలేదు సుమ్మా!
నీ పాద పూజలను చేసిన సర్వమబ్బున్
నీ దివ్య నామమును నోటను నాననిమ్మా
శ్రీ షిరిడీనాథ! గురుదేవ తవ సుప్రభాతమ్ ॥ 14

నా భక్తులు సప్తసముద్రముల కావలయున్నను పిచ్చుక కాలికి దారం కట్టి లాగినట్లు నా దగ్గరకు లాగుకొందును.

ఇందుందు అందు లేదను పల్కనౌనా
సర్వంబు నీదియగు నీవు సర్వమౌచున్
మాయాత్మ దేవుడు నిల్లువు.
ప్రీతితోడన్ శ్రీ షిరిడీవాస! గురుదేవ తవసుప్రభాతమ్ ॥ 15

శ్రీ షిరిడి సాయి సుప్రభాతమ్ – 3

1. శ్రీ షిరిడి వాస శ్రీ సాయి తొలి సంధ్యల స్వాగతం
మేలుకో యోగి శార్దులా యేలుకో భక్తకోటినీ

2. మేలుకో వయ్య సాయీశ మేలుకో గురు సత్తమాం
మేలుకో నట మందార మేలుకో మంగళాన్వితా

3. నీ సత్ చరిత్ర యదలో పారాయణమ్మా
నీ దివ్య నామమె సదా సంకీర్తి నమ్మా
మా గాన పూజగొనుమా వరదాల శీలా
శ్రీ సాయినాథ భగవాన్ ఇది సుప్రభాతమ్

4. నీ సుప్రసన్న ముఖ దర్శన వాంఛ మాదీ
నీ చేతి ఆ అభయ ముద్రయే దిక్కు మాకూ
నీ పాద పద్మముల మొక్కగ చేరినామూ
శ్రీ సాయినాథ భగవాన్ ఇది సుప్రభాతమ్

5. ఈ పూర్వ సంధ్యను శుభక్తును నిన్ను చేరీ
నీ మోము జూడ సూర్యోదయ మౌను మాకూ
మా మాన సమ్ముల వికాశము చేయుదేవా
శ్రీ సాయినాథ భగవాన్ ఇది సుప్రభాతమ్

6. తొలిపొద్దు గాలి కెరటాలను వేదఘోషా
విరబూయు కొత్త కుసుమాలతో నీకు పూజా
మా గుండె కోవెలను భక్తియి దీపమాయే
శ్రీ సాయినాథ భగవాన్ ఇది సుప్రభాతమ్

తమ బరువు బాధ్యతలను నాపై మోపి నాతో ఏకమైపోయిన వారి కర్మల నన్నింటిని నేనే చేయిస్తాను.

7. ఈ సంధ్యవేళ ఎటు చూచిన నిర్మలమ్మే
నీ కంటి చూపువలె చల్లగ తోచెనయ్యా
మా యంధకారమె ఇక నాశన మాయేనయ్యా
శ్రీ సాయినాథ భగవాన్ ఇది సుప్రభాతమ్

8. మందారు పుష్ప మకరందము కోరికోరీ
ఝుంకార గీత నినదాలను పేటిసాగే
ఓంకార మట్లు ఆనాధము తోచినిపుడూ
శ్రీ సాయినాథ భగవాన్ ఇది సుప్రభాతమ్

9. మా హృదయ వీణ మృదు తంత్రుల మీటి మీటీ
నీ దివ్యమైన కథలెల్లను చాటి చాటీ
ధన్యత్వము మందెదము మాటికి పాడి పాడీ
శ్రీ సాయినాథ భగవాన్ ఇది సుప్రభాతమ్

10. తొలి సూర్యకాంతి కిరణాలను చూడగానే
కిలకిల మటంచు సడిచేసెను గువ్వల లెల్లా
మా గుండెలో కథలు నీ చిరు పాటలట్లూ
శ్రీ సాయినాథ భగవాన్ ఇది సుప్రభాతమ్

11. లోకాలు చీకటలు పోయెను కాంతి నిండే
నిద్దురలు మాని దినకర్మ లెల్లసాగే
మా కార్య కర్మలకు సత్వర మీరు మయ్యా
శ్రీ సాయినాథ భగవాన్ ఇది సుప్రభాతమ్

12. వేవేగ లేచి జలకమ్ముల నాడి వచ్చీ
పూజార్థమైన శుభద్రవ్యము లెల్లతెచ్చీ
నీ మంది రమ్మున గల్ భక్తిని వేచినామూ
శ్రీ సాయినాథ భగవాన్ ఇది సుప్రభాతమ్

13. ఎన్నెన్నో దూర ప్రాంతాలను దాటి దాటీ
ఎన్నెన్నో భాషల కులాల మతాల వారూ
ఏకాత్మ బావనలు నీ దరిచేరినారూ
శ్రీ సాయినాథ భగవాన్ ఇది సుప్రభాతమ్

నన్ను నీ హృదయంలో నిలుపుకో, మనసుబుద్ధి సమతూకంతో ఉంటే చాలు.

14. నీ భక్తకోటికిసదా నీ రూపు మందే
శ్రీ బ్రహ్మ విష్ణు శివరూపము లెల్ల జూచూ
గురువైన నీవు నతకోటికి దారిజూపూ
శ్రీ సాయినాథ భగవాన్ ఇది సుప్రభాతమ్

15. సేవా పరాయణు లెందరు నీ చరిత్రా
పారాయణమ్ములను చేయుచు వచ్చినారూ
హేమాడ్ పంత్ మదినేలిన హేమహోత్మా
శ్రీ సాయినాథ భగవాన్ ఇది సుప్రభాతమ్

16. నీ పాద దూళికల తోపగల నెల మ్రొక్కవలెనూ
నీ ద్వారకా మాయిని నిత్యమా చూడవలెనూ
ఆ చెంత నున్న ధుని ధర్శన మొందవలెనూ
శ్రీ సాయినాథ భగవాన్ ఇది సుప్రభాతమ్

17. ఊది ప్రసాదమది ఫాలము నందు దాల్చీ
శ్రీ సాయి రక్షలభియించె నటుంచు పిల్చీ
ఆనంద బంధురముగా మన సంత పొందే
శ్రీ సాయినాథ భగవాన్ ఇది సుప్రభాతమ్

18. ప్రాభాత కాల పరిచర్యకు వేల ఇద్దీ
అభిషేక కనులారగ చూడవలెనూ
వేవేగమే కొనుమయా మా పాలిదేవా
శ్రీ సాయినాథ భగవాన్ ఇది సుప్రభాతమ్

19. నీ క్షేత్ర మందు అడుగుంచిన చాలు నయ్యా
మా పాపమెల్ల తృటిలోననె భస్మమౌనూ
నీ దర్శనమ్మునసున జన్మము ధన్యమౌనూ
శ్రీ సాయినాథ భగవాన్ ఇది సుప్రభాతమ్

20. గురువైన నీవు కనురెప్పగ మమ్ము బ్రోవా
గురువార మాయె ప్రతివారము సాయిదేవా
గురియైన నీవెగద దరిచేర్చిడి దారి చూపూ
శ్రీ సాయినాథ భగవాన్ ఇది సుప్రభాతమ్

ఎప్పుడైనా ఎక్కడైనా నా గురించి తెలుసుకుంటే అక్కడే నేను ఉంటాను.

21. షిరిడీ సుబచ్చుల చలపతి తన్ను కొలుమా
సుజ్ఞాన కాంతి వెదజల్లెడి దీప్తి నిడుమా
ఆ జ్ఞాన మెల్ల గొలగించుచు ఆదుకొనుమా
శ్రీ సాయినాథ భగవాన్ ఇది సుప్రభాతమ్

22. పదకొండు సూత్రములు అల్లిన జ్ఞానబోధా
ప్రతినిత్యము మా మనస్సుల మారు మ్రోగే
అభయమ్ము నిచ్చెడి పదాదుల నెల్ల బాపీ
శ్రీ సాయినాథ భగవాన్ ఇది సుప్రభాతమ్

23. బంగారు వెండి కలిశాలను నీరు తెచ్చీ
నీ పాద పద్మముల భక్తిని కడిగి మ్రొక్కీ
ఆదివ్య తీర్థముల గ్రోలిన చాలు నయ్యా
శ్రీ సాయినాథ భగవాన్ ఇది సుప్రభాతమ్

24. సధ్గురు నీవె కథ యాకృతి నీవేదేవా
మమ్మేలుచున్న మహరాజువు నీవేవ కావా
మా పాలి దైవమని నీవె మహానుభావా
శ్రీ సాయినాథ భగవాన్ ఇది సుప్రభాతమ్

25. నీదైన సత్కృపకు నోచిన వారి యింటా
ఐశ్వర్యమెల్ల స్థిరమౌచు చలంగు నయ్యా
లక్ష్మీ నివాసమగు ఆస్రిత మందిరములూ
శ్రీ సాయినాథ భగవాన్ ఇది సుప్రభాతమ్

26. నీ సత్ కృపా మహిమ తీరును కోర్కెలెల్లా
వేవేల సాక్షములె ఉన్నవి ఉర్విలోనా
నీ అండ దండలిక మాకు అనుగ్రహించూ
శ్రీ సాయినాథ భగవాన్ ఇది సుప్రభాతమ్

27. ధర్మమ్ము నిల్పును బవత్తర మా పదాన
కర్మము లెల్ల సఫలమ్ముగ మోద మిచ్చు
చిత్తాన నిన్ను స్మరియించిన చాలునయ్యా
శ్రీ సాయినాథ భగవాన్ ఇది సుప్రభాతమ్

నా ఖజానా నిండుగా ఉంది. ఎంతైనా వారికి కావలసింది తీసుకోవచ్చు. కాని నీ నుండి నీవు కోరేదానికి నీకు అర్హత తప్పనిసరి.

28. అవధూత మౌచు ఇలదోచిన చిత్తరూప
దత్తావతార గురు రాజ దయామృతాబ్ధి
శాంతమ్ము రూపముగ నిల్చిన సత్ ప్రభావ
శ్రీ సాయినాథ భగవాన్ ఇది సుప్రభాతమ్

29. ఈ రీతిగ ఉదయ వేళల నిన్ను మ్రొక్కి
నీ సుప్రభాత శ్రవణాదుల చేయు యింట
ఆనంద లక్ష్మీ కొలువుందును సత్య మిద్ది
శ్రీ సాయినాథ భగవాన్ ఇది సుప్రభాతమ్

శ్రీసాయిరామ స్తుతిః

ఓం నమో భగవతే శ్రీ సాయిరామాయ

ఓం ఓం హ్రీం క్లీం "షిరిడీ" నాథం
ఐం శ్రీం శ్రితజనావనం
గ్లౌంగం సిద్ధిప్రదాతారం
సాయిరామం నమామ్యహం ॥

ఓం సర్వదేవాత్మకం సాయిం
సర్వాధారం కృపామయం
సాధురూప ధరం దేవం
త్వాం వందే షిరిడీశ్వరం ॥

ఓం "ద్వారకామయి" సంవాసం
భక్తత్రాణ పరాయణం
హరిహరాత్మకం వందే
సమర్ధం సాయి సద్గురుం ॥

షిరిడి సాయి స్తుతిః

ఓం శ్రీ సాయి రామాయ నమః

1. ఓం శ్రీసాయీతి సదాస్నానం । శ్రీ సాయీతి సదాజప ।
శ్రీ సాయీతి సదాధ్యానం । శ్రీ సాయీతి సదాకీర్తనం ॥

నా నామము నుచ్చరించు నన్ను శరణువేడు, నన్ను ధ్యానించు అప్పుడే నేనెవరో గ్రహించగలవు.

2. ఓం ద్వారకామాయి సంవాసం । "కుఫ్నీ" ధర మనూపమం
సమస్త జగదాధారం । వందేహం భక్తవత్సలం
3. ఓం సాయినాథం కృపాలోలం । వందేహం కామదం ప్రభుం
లీలయా విధృతం విశ్వం । యేన తస్మై నమోనమః

ఓం శ్రీ సాయిరాం స్తుతిః

ఓం శ్రీ సాయిరాం రక్షమాం
ఓం శ్రీ సాయిబాబా పాహిమాం
ఓం శ్రీ సాయిరాం దేహిమాం
ఓం శ్రీ సాయిబాబా త్రాహిమాం
ఓం శ్రీ సాయిరాం శరణం
ఓం శ్రీ సాయిబాబా శరణం
ఓం శ్రీ సాయిరాం ప్రసన్న
ఓం శ్రీ సాయిబాబా సమర్థ
ఓం శ్రీ సాయిరాం మమదేహి కరావలంబమ్
ఓం శ్రీ సాయిబాబా మమదేహి కరావలంబమ్
ఓం శ్రీ సాయిరాం శరణం మమ
ఓం శ్రీ సాయిబాబా శరణం మమ
ఓం శ్రీ సాయిరాం చరణం శరణం ప్రపద్యే
ఓం శ్రీ సాయిబాబా చరణం శరణం ప్రపద్యే.
సాయి సాయి షిరిడీ సాయి సాయి సాయి ద్వారకామాయి
సాయిరాం సాయిరాం సాయిరాం శుభదాయిరాం
సాయిరాం సాయిరాం సాయిరాం వరదాయిరాం
సాయీ సాయీ సాయి అనరే ! సర్వము బ్రహ్మము మయమనరే
బాబా బాబా బాబాయనరే ! భక్తితో భజనలో పాల్గొనరే
రామా రామా రామయనరే ! రాక్షస గుణములు పొమ్మనరే
కృష్ణా కృష్ణా కృష్ణనరే ! ఆత్మారాముని మదిగనరే
శివ శివ శివయనరే ! శివకేశవులు సమమనరే
ప్రాతఃస్మరణం శ్రీ గురుచరణం ! సాయీశ శరణం శ్రీ గురు చరణం
బ్రహ్మానంద ప్రదాయిక చరణం శరణం శరణం సాయీశ శరణం.

నేను సర్వాంతర్యామిని, సర్వవ్యాపిని

శ్రీ షిరిడి సాయి స్తుతి

ఒకటి	దణ్ణమొక్కటి	నీకు	దత్తరూపా
రెండు	దణ్ణములు	నీకు	రాజాధిరాజ
మూడు	దణ్ణములు	నీకు	మారుతి రూపా
నాల్గు	దణ్ణములు	నీకు	నవనీత హృదయా
ఐదు	దణ్ణములు	నీకు	ఐశ్వర్య దాతా
ఆరు	దణ్ణములు	నీకు	ఆపద్బాంధవా
ఏడు	దణ్ణములు	నీకు	ఏకాదశ సూత్రాయా
ఎనిమిది	దణ్ణములు	నీకు	యోగీశ్వరాయ
తొమ్మిది	దణ్ణములు	నీకు	తేజోద్భవాయా
పది	దణ్ణములు	నీకు	పరబ్రహ్మ రూపా
వేయి	దణ్ణములు	నీకు	వేదాంత వేద్యా
లక్ష	దణ్ణములు	నీకు	లోక నాథాయా
కోటి	దణ్ణములు	నీకు	కలియుగ వరదా
శతకోటి	దణ్ణములు	నీకు	శరణాగత వత్సలా

శ్రీ షిరిడి సాయిబాబా ప్రార్థన

ఓ ! పూజ్య ప్రభూ ! కరుణా సముద్రా ! ప్రేమమయా !
నీకు నమస్కృతులు. సాష్టాంగ ప్రణామములు !
నీవు సచ్చిదానందుడవు, సర్వ వ్యాపివి,
సర్వశక్తిమయుడవు, సర్వజ్ఞుడవు,
సకలజీవ హృదయాంతర్వాసివి !
కరుణార్ద్రహృదయము, సమదృష్టి, స్థిరచిత్తము, శ్రద్ధ, భక్తి
విజ్ఞానములను మాకు ప్రసాదించుము.
ప్రలోభముల నరికట్టి, చిత్త వృత్తులను నిరోధించుటకు
వలయు ఆధ్యాత్మిక శక్తిని మా కనుగ్రహింపుము.
కామ, క్రోధ, లోభ, ద్వేష, దురహంకారాదుల నుండి మమ్ము తప్పింపు.
దైవీసంపదతో మా హృదయములను నింపుము.
ఈ నామరూపము లన్నింటియందును నిన్నే దర్శింతుముగాక

నాపై భారము మోపువానిని సదారక్షింతును.

ఈనామ-రూపము లన్నింటిద్వారా నిన్నే సేవింతుముగాక
ఎల్లవేళల నిన్ను స్మరించుచుందుము గాక.
నీ మహిమల నెల్లప్పుడు కొనియాడుచుందుముగాక.
నీ నామము నిరంతరము నా జిహ్వాగ్రములందుండుగాక.
నీయందే మేము శాశ్వతముగా వసింతుముగాక.

ఓం శ్రీసాయినాథర్పణమస్తు !

శ్రీ సాయి ప్రార్థన

1. సాకారుండవో లేక, ని
రాకారుండవో! మరేమి యగుదువో! యెరుఁగన్
నాకగునె? శ్రితుఁడ, జడుఁడను,
సాకవె! నీ కరుణఁబఱపి సాయినాధా!

2. సందేహములడఁపవె ! నీ
యందున నేకాంత భక్తినందింపవె ! ని
న్నెందేమఱనీకవే ! యఘ
సందో మడంపగదవె ! సాయినాధా !

3. చేయఁదగనిపనులు చేసితి నెన్నియో
చేయఁదగనివానిఁజేయనైతిఁ
గృపణుఁడైన నాకు నిఁక వేఱుగతి లేదు;
కరుణఁబఱపి ప్రోవఁగదవె ! సాయి !

4. కర్మధూమ పత్రంబులగాల్చు "చిలుము"
శత్రుషట్క భయం బేపఁజాలు "సటక"
అక్షయార్థ సిద్ధిని గూర్చు "భిక్షపాత్ర"
శరణుమిడు "పాదుకల" నెంతు శ్రీసాయిదేవ !

5. నరునివలెఁదోతు వీవ, యీశ్వరుఁడ వీవ
కర్తవీవ, క్రియమునీవ, కర్మవీవ,
పాపనుఁడవీవ, యుత్తవ్యక్తి వీవ,
సర్వజగముల ప్రభువీవ, శ్రీసాయిదేవ !

నీ భారమును నాపై మోపుటకు నీకు అధికారము కలదు.

6. జయము । షిర్డీనివాస । శ్రీసాయి । నీకు,
జయము । శ్రీద్వారకామాయి సాయి । నీకు
జయము । సర్వదేవాత్మక । సాయి । నీకు,
జయము । భక్తకల్పద్రుమ సాయి । నీకు.

1. శ్రీ సాయి పరదేవతా ప్రభువరా । షిర్డీపురాధీశ్వరా
జైసాయీ ప్రణవ ప్రపూర్ణ మహితా । సర్వార్థ సిద్ధిప్రదా
హే సాక్షాచ్ఛివ రామకృష్ణ హనుమానేత్యాది మూర్త్యాత్మకా
దాసోహం శిరసానమామి మహదాత్మా సాయిబాబా ప్రభూ ।

2. దేవా చిత్తము నీపయిన్ నిలిపి నందేయుంచు నిత్యంబునిన్
భావింపన్ గను విచ్చునంత నెదురన్ బ్రత్యక్షమై యుండు మ
ద్భావోద్దిష్ట భవత్స్వ రూపకళ శుంభత్కాంతులన్ మీఱి య
ద్భావం తద్భవతీ యటన్న నుడియొప్పన్ సాయిబాబా ప్రభూ ।

3. అనలాకారము నావరించి పొగ దివ్యత్కాంతి పుంజంబు గ
ప్పిన చందాన మదాత్మరూపమును గప్పెన్ మోహసందోహ మీ
దిన సంఘర్షణ మెట్లుమాన్పి పరితృప్తిన్ గూర్తిరక్షించెదో
వినుత ప్రాభవ వైభవోన్నత యశస్వీ సాయిబాబా ప్రభూ ।

శ్రీ షిరిడీ బాబా ప్రార్థన

శ్రీసాయినాథా ! కరుణామూర్తీ ! సర్వేశ్వరా ! మా చిత్తము సర్వకాల సర్వావస్థల యందును నీ పాదారవిందములయందు లగ్నమై అచంచలమైన భక్తితో కూడియుండునట్లు అనుగ్రహింపుము.

శ్రీసాయిరామా ! పరమ దయానిధీ ! ప్రాతఃకాలము నిద్రలేచినది మొదలు మరల పరుండువరకును మనోవాక్కాయములచే మా వలన ఎవరికిని అపకారము కలుగకుండు నట్లును ఇతర ప్రాణికోట్లకు ఉపకారము చేయులాగునను సద్బుద్ధిని దయచేయుము.

శ్రీ సాయిబాబా ! సచ్చిదానందమూర్తీ ! నిర్మలాత్మా ! మా యంతఃకరణమునందు ఎన్నడును ఏ విధమైన దుష్టసంకల్పముగాని, విషయవాసనగాని, అజ్ఞానవృత్తిగాలని, జొరబడకుండునట్లు దయతో అనుగ్రహింపుము.

నా భక్తుని ఇంట అన్నవస్త్ర పానాదులకులోటు ఉండదు.

శ్రీసాయిదత్తా! వేదాంతవేద్యా! అభయ స్వరూపా ! భక్తి, జ్ఞాన, వైరాగ్య బీజములంకురించి, శీఘ్రముగా ప్రవృద్ధములగునట్లు ఆశీర్వదింపుము. మరి ఈ జన్మము నందే కడతేరి నీ సాన్నిధ్యమున కేతెంచుటకు వలసిన శక్తి సామర్థ్యము కరుణతో నొసంగుము.

శ్రీసాయికృష్ణా ! దేవాధిదేవా ! నీకు భక్తవత్సలుడవు ! దీనుల పాలిటి కల్పవృక్షమవు! నీకు తప్ప నాకింకెవరు దిక్కుద ! నిన్ను ఆశ్రయించితిని ! అసత్తున సత్తునకు గొనిపొమ్ము! తమస్సు నుండి జ్యోతిలోనికి తీసుకొని గొనిపొమ్ము! మృత్యువు నుండి అమృతత్త్వమును పొందింపజేయుము. ఇదే మా వినతి అనుగ్రహింపుము. నీదరి జేర్చుకొనుము.

'జ'కారో జన విచ్ఛేదః 'ప' కారః పాపనాశనః
తస్మాజ్జప ఇతిప్రోక్తా జన్మపాపవినాశనః

శ్రీసాయి ధ్యానమ్

1. ఓం నమః శ్రీసాయిరామాయ బ్రహ్మణేనంత మూర్తయే
   యోగీశ్వరాయ యోగాయ త్వామహం శరణంగతః ॥
2. ఓం అపాదమౌళి పర్యంతం గురూణా మాకృతిం స్మరేత్
   తేన విఘ్నాః ప్రణశ్యంతి సిద్ధ్యంతి చ మనోరథాః ॥
3. ఓం అద్యమే సఫలం జన్మ అద్యమే సఫలం తపః
   అద్యమే సఫలం కర్మ సాయినాథ పదాశ్రయాత్ ॥
4. ఓం న సాయిదేవ భక్తానా మశుభం విద్యతే క్వచిత్
   జన్మమృత్యు జరా వ్యాధి భయం నైవోప జాయతే ॥
5. ఓం శ్రీసాయినాథం నతమాతృతాతం
   శ్రీసాయిరామం సమవాప్తకామం
   శ్రీసాయిదేవ భవసింధునావం
   శ్రీసాయిచంద్రం శరణం ప్రపద్యే ॥

శ్రీ సాయి ప్రణుతి

1. శ్రీషిర్డీసాయి నమస్తుభ్యం । వరదే భక్తరక్షణం
   ద్వారకామాయి నివాసం । కరుణా మానసం నమామ్యహం

నా భక్తులు బిడ్డలు, నేను వారి సంరక్షకుడను (తండ్రిని)

2. సాయిరూపం శోక నాశనం । సాయినామం పరమపావనం
   సాయి దర్శనం సంకట హరణం । సాయిధ్యానం ఘోరపాపహరం
3. భజేహం సాయిరూపం । భజేహం సాయినామం
   భజేహం సాయి నవనీత మానసం ।
   భజేహం సాయి భవభయహరం
4. భక్తజన మానస విహారం । భక్తిరక్తి జీవన్ముక్తి సాయినామం
   శాంతి పుంజం సాయి భజనం । శాంతి ధామం సాయి ఆలయం

సాయిరాం రక్షమాం రక్షమాం । సాయిరాం పాహిమాం పాహిమాం

శ్రీ సాయినాథష్టకము

సమస్తంబునౌ భూతజాలంబు మాయన్
భ్రమించున్ గదే ! నీ ప్రభావం బెఱుంగన్
విమోహాత్ముడన్ నాకు వేద్యంబె? తండ్రీ !
నమస్కారముల్ సాయినాథ ! సమర్థా !
అనంతంబు నీ లీల లత్యద్భుతంబుల్
గనంజాల నీవిందుc గావించు చెయ్యుల్
నినుంజేర సద్బుద్ధిన్ భక్తి నీవే !
ప్రణామంబులో సాయిబాబా ! సమర్థా
అమోఘంబు నీ ప్రాపనంతావతారా !
ప్రమోదంబు నీరూపు భక్తానుసారా !
సమస్తంబు నీ చూపు సత్యప్రచార !
నమస్కారముల్ సాయినాథా ! సమర్థా !
సమాలింతు నీ దివ్యచారిత్రc బ్రీతిన్
ప్రమోదింతు నీభద్ర పాదార్చలందున్
సుమాలింతు నీ ప్రేమ సూక్తిస్తవాళిన్
నమస్కారముల్ సాయినాథ ! సమర్థా !
తమః ప్రావృతుండన్ వృథా కార్యాశీలిన్
భ్రమించున్ గనుల్, స్వస్థభావంబుగా నన్
క్షమింపంగదే ! సత్సుఖానంద మీవే !
నమస్కారముల్ సాయినాథా ! సమర్థా !

తమ కోర్కెలన్నిటినీ సఫలీకృతము చేసుకొను హక్కు నా భక్తులకు కలదు.

ధనంబుల్ గృహాదుల్ వృథాకామితంబుల్
ననున్ నీచమార్గంబునన్ ద్రిప్పుచుండెన్
వినష్టాత్ముఁత్ముడన్ దేర్పవే ! దీనబంధూ !
ప్రణామంబులో సాయినాథా ! సమర్థా !
తమిన్ నీదు నామామృతంబాన నీవే !
ప్రమాదంబులన్ బాపి భద్రంబు లేవే !
క్షమా శాంతి సద్భావ సంతుష్టి లీవే !
నమస్కారముల్ సాయినాథా ! సమర్థా !
సృష్టిస్థిత్యుప సంహృతి క్రియల
నీవీ విశ్వరంగాన నీ
యిష్టంభౌనటు జీవిఁద్రిప్పెదవు;
నీ యీ లీల నాకేమి వి
స్పష్టంబౌ? శరణంటి దీనుడను
నీవాడన్ గృపన్ బ్రోవవే !
సాష్టాంగ ప్రణి పాతముల్ గొను
సమర్థా ! సాయినాథ ప్రభూ !
ఓం శ్రీ సాయిరాం - పాహిమాం !

శ్రీసాయి ప్రార్థనాష్టకమ్

శాంత చిత్తా మహాప్రజ్ఞా || సాయినాథా దయాధనా
దయాసింధో సత్స్వరూపా || మాయతమ వినాశనా
జాతగోతాతీ సిద్ధా || అంచిత్యా కరుణాలయా
పాహిమాం పాహిమాం నాథా || షిరిడి గ్రామ నివాసియా
శ్రీజ్ఞానార్క జ్ఞానదాత్యా || సర్వమంగళ కారకా
భక్త చింత మరాళా హె || శరణాగత రక్షకా
సృష్టికర్తా విరించీతూ || పాతాతూ ఇందిరాపతి
జగత్రయాలయానేతా || రుద్రతో తూంచ నిశ్చితీ
తుజవీణే రితాకోఠే || ఠావ నాయా మహీవరీ
సర్వజ్ఞాతూ సాయినాథా || సర్వాంచ్యా హృదయాంతరీ


భయమేల ! నేను సదా నీతోనే ఉన్నాను.

క్షమా సర్వాపరాధాంచీ || కరావీహేచి మా గణే
అభక్తి సంశయాచ్యాత్యా || లాటా శ్రీఘ్ర నివారణే
తూధేను వత్సమీ తాన్హే || తూ ఇందు చంద్రకాంతమీ
స్వర్ణదీరూప త్వత్పాద || ఆదరే దాసహానమీ
ఠేవ ఆతా శిరీమాఝ్యా || కృపేచాకర పంజర
శోక చింతా నివారణీ || గణూహా తవ కింకర ||

(శ్రీ సాయిబాబాని ప్రత్యక్షంగా సేవించిన గొప్ప భక్తుడు దాసగణు మహారాజ్ వీరి పూర్తిపేరు గణేశ్ దత్తాత్రేయ సహస్రబుద్దే. బాబా లీలలను వర్ణించి యెన్నో కీర్తనలు రచించి గానం చేసిన మేటి కీర్తనకారుడు. వీరు రచించిన సాయి స్థవనమంజరి అనే గ్రంథములో ఈ ప్రార్థనాష్టకము చాలా మహిమగలది. ఆశీర్వాదం పొందబడింది. శ్రద్ధా భక్తులతో పఠించిన వారి సమస్యలు పరిష్కరించబడటమే కాకుండా యీప్సితార్థములను పొంద గలరు.) ఓం శ్రీసాయిరాం - రక్షమాం !



నీవు నిద్రించుచున్నప్పుడు కూడ నిన్ను గమనించుచునేయున్నాను.



శ్రీ సాయి నాథాష్టకము

1. బ్రహ్మస్వరూపా సాయినాథా విష్ణు స్వరూపా సాయినాథా !
ఈశ్వర రూపా సాయినాథా ! తత్త్రణ మామి సద్గురు దేవా । ॥బ్రహ్మ॥

2. అద్భుతచరితా సాయినాథా ! అభయ ప్రదాతా సాయినాథా !
అపద్బాంధవా సాయినాథా ! తత్త్రణమామి సద్గురు దేవా ॥బ్రహ్మ॥

3. భిక్షుక వేషా సాయినాథా రక్షక ప్రభువా సాయినాథా !
మోఖ ప్రదాతా సాయినాథా తత్త్రణమామి సద్గురుదేవా ! ॥బ్రహ్మ॥

4. రామ స్వరూపా సాయినాథా రాముని చూపిన సాయినాథా !
ప్రేమ స్వరూపా సాయినాథా తత్త్రణమామి సద్గురుదేవా ! ॥బ్రహ్మ॥

5. దత్త స్వరూపా సాయినాథా దాక్షిణ్యభావా సాయినాథా !
జ్ఞాన ప్రదాతా సాయినాథా తత్త్రణమామి సద్గురుదేవా ! ॥బ్రహ్మ॥

6. ఆర్తుల పాలిట సాయినాథా అండగ నిలిచిన సాయినాథా !
బ్రహ్మాండ నాయక సాయినాథా తత్త్రణమామి సద్గురుదేవా !॥బ్రహ్మ॥

7. విభూది దాత సాయినాథా ప్రాణప్రదాత సాయినాథా !
ద్వారకమాయి సాయినాథ ! తత్త్రణమామి సద్గురుదేవా ! ॥బ్రహ్మ॥

8. శిరిడీవాస సాయినాథా శ్రితజన పోషక సాయినాథా !
శిరమును వంచితి సాయినాథ తత్త్రణమామి సద్గురు దేవా!॥బ్రహ్మ॥

శ్రీ సాయినాథాష్టక మిదం పుణ్యం యః పఠేత్ సాయిసన్నిధౌ
సాయిలోక మవాప్నోతి సహమోదతే ॥

నా భక్తుల భారములన్నింటిని నేను మోసెదను.



శ్రీసాయినాథ దండకం 1

శ్రీసాయిదేవా ! షిరిడినివాసా ! నిను గొల్వగా లేరు
బ్రహ్మాదు లైనన్ నినుం గొల్వ నేనెంతవాడన్? జగంబెల్ల నీ
వల్లనే పుట్టి గిట్టుంగదా ! నీ మహాత్మ్యంబుచే తన్ సర్వరో
గాదులున్ సర్వరాగాదులన్ సర్వకష్టాదులన్ దీరుగాదే శ్రీసాయిబాబా
నిన్న వ్యయానంద సంధాయి వంచున్ సమస్తంబు నీవే
యటంచున్ మనంబందు నిన్నున్ ఘనంబొప్పగా గొల్తు
నీ మూర్తి సూర్యుండు నీరూపు సోముండు నీవారయున్
త్రిమూర్త్యాత్మకంబైన తేజంబు గాదా । మహాత్మా ।
భక్తులన్ గావగా నీవు యీ లోకమందున్ షిర్డియన్ పురమునన్
శ్రీసాయి యనుపేరుతో భక్తలోకాళి నెల్లన్ పాలింపగా
నీవు వేంచేసితివయ్యా మహాత్మా మానవుల్ నిన్ను యే
వేళయందైన యేకష్టమందైన 'ఓం శ్రీ సాయిరాం' ఓం శ్రీ
సాయిరాం' ఓం శ్రీసాయిరాం యంచున్ మనస్ఫూర్తిగా గొల్తురో
వారి నత్యంత కారుణ్యదృష్టిన్ విలోకించి
కాపాడుమయ్యా నీదే భారమయ్యానమస్తే । నమస్తే ॥ నమస్తే నమః

ఎవరైనా ఏదైనా అడిగినప్పుడు నీవు ఇవ్వలేకపోతే ఆ విషయాన్ని సౌమ్యంగా చెప్పు, కోపగించుకోవద్దు.

శ్రీ సాయినాథ దండకం 2

శ్రీసాయిబాబా ! అసామాన్య దైవాంశ సంభూత ! మహాత్మా ! సర్వస్వతంత్రా లీలా ప్రసిద్ధిన్ భవద్దివ్యచారిత్ర మత్యద్భుతంబై విరాజిల్లు గాదే ! ప్రజాసేవయే ముఖ్య సూత్రంబుగాఁగొన్న మీ జీవితంబెన్నన్నాఁబోటి కించిజ్ఞ దేపాటి సామర్థ్యవంతుడగున్ దేవ ! మీ శిష్యబృందంబు 'భక్తిన్ సదా మిమ్ము మీ చర్యలంగూర్చి గావించుచున్నట్టి సంకీర్తనల్ గొంత విన్నంత మాత్రాన లోలోన నుప్పొంగు నానాందమెంతేని; ఓ ధర్మసంస్థాపనాచార్యా ! నీవే కబీరంచు, శ్రీరామచంద్రుడ నీవే యటంచున్ వచింపంగ నజ్ఞానమున్ బాసి సర్వంబు తానైబ్రహ్మస్వరూపంబెయా వేఋకాదంచు వేదాంత సారంబు బోధించి, మాకామితార్థంబు లీడేర్చి వైషమ్యబుద్ధిన్ దొలంగించి, సౌభ్రాతృ భావంబు సర్వ పెంపొంద నాదర్శమై యుండఁ జూపించి, కాపాడుచున్నట్టి కారుణ్యమూర్తీ । విమర్శింపఁగా జాతిభేదంబు మీయందు నా వంతయున్ లేదుః మీ జన్మ వృత్తాంత నిగుడంబుగా నుండ, మిమ్మున్ ముసల్మానులున్ హిందువుల్ గూడ యత్యంత విశ్వాస పూర్వంబుగాఁగొల్చుచున్నారహో ! మీ నివాస స్థలిన్ నిత్యపూజా విధానఁ లేవేళ సాగించు మీ యాశ్రితుల్ దాని శ్రీద్వారకామాయి నామాంకితంబైచెలంగ మఱచ్చోట బృందావనం బొందు దృగ్గోచరంబై విరాజిల్లు, సంతాన లాభంబునన్ వంద్య, ఆరోగ్య భాగ్యంబునన్ రోగి, ఆధ్యాత్మ విద్యానుసంగంబునన్ భోగి, యై సంప్రాప్తిచే జోగి, మీదీవనల్ పొంది ధన్యాత్ములైరంట। మీ సత్యశుద్ధాంత రంగ ప్రభావంబునన్ గాదె షిరిడీ పవిత్ర స్థలంబౌట సంకల్ప సిద్ధుండవై రాజయోగి విభూతినిన్ ప్రసాదించి భక్తాళి దుఃఖంబులన్ ద్రుంచినావంట. ఎన్నెన్నో ప్రత్యక్ష్య దృష్టాంతముల్ గ్రంథరూపంబునన్ గ్రాలు దేశాన, ఓ దీనబంధూ ! దయాసింధు! ఓ సాయినాథా ! నమస్తే ! నమస్తే ! నమస్తే నమః

శ్రీసాయినాథ దండకం 3

శ్రీ మన్మహాదేవా ! శ్రీసాయిదేవా ! కృపాసాగరా ! భక్తమందార ! దత్తావతార దొరా! నీకివే నా మనఃపూర్వకంబైన జోహారు లర్పించు చున్నాను. గైకొమ్ము తండ్రీ । మరేమిచ్చి సంతృప్తిగావింతు, నా పాపజన్మంబు నీకున్ శుత్రంబే గదా ! యింకనే జెప్పుకోనేల? స్వామీ మదార్తిన్ కడున్ ప్రేమతోడన్ విచారింపనే, ముందుగా నాదు పాపంబులన్ పాపకర్మంబు

> నేను ఈ దేహాన్ని వదలి నా సమాధి నుండి నా యెముకలు మీకు సమాధానమిస్తాయి.

లన్ బాసి నన్నున్ పునీతుంబుగావింపు మాపై భవద్దివ్యనామా మృత స్వాద నంబున్ ప్రసాదించి, ఇహంబందు నిశ్చలంబౌ ధ్యానించు శక్తిన్ శారీరికా రోగ్యముల్ కలుగునట్లున్ సదా నీకటాక్షంబు కాంక్షించునట్లున్ సదా నీదు సేవా నిమగ్నుండనై నీ కృపాపాత్రతన్ చెందునట్లున్ సుఖ శ్రీయుతంబై మహానంద సంధాయకంబై విరాజిల్లునట్లున్ తుదిన్నాదు జీవాత్మ నీ ఆత్మ తేజంబునందైక్యమున్ చెందునట్లున్ కటాక్షించి రక్షించుమో భక్త కల్పద్ర ! త్రిమూర్త్యాత్మకంబైన సాధుస్వరూపా ! సాధులోకైక చింతామణీ! శ్రీసాయి నాథా, నమస్తే ! నమస్తే ! నమస్తే ! నమః

శ్రీ సాయినాథ దండకం - 4

జై ! శ్రీ షిరిడినాథా!సాయిదేవా! ప్రభో శ్రీమన్ మహాదేవ షిరిడీశ, యోగీశ సర్వేశ బహురూప, శివరూప, కులదీప ఆత్మస్వరూపా పాహిమాం! పాహిమాం! శ్రీ ద్వారకామాయి శ్రీసాయి, శ్రీరామ, గోవింద, గోపాల, భూపాల భక్త సామ్రాజ్య సౌష్టాసకా సాయినాథాయ గురుదేవ గురుదత్త సచ్చిదానంద రూపా శ్రీ సాయి జ్ఞానస్వరూపా, సత్యస్వరూపా, అసమాన రవితేజ రాజాధి రాజా సాయి షిరిడి నివాసా సాయి రామ పాహిమాం! పాహిమాం!! భక్తాళి గుండెల్లో కొలువున్న శ్రీ సాయి జ్ఞాన విజ్ఞాన శాంతి ప్రదాత శివం విష్ణు రూప, పరబ్రహ్మరూప త్రైలోక్యసంచార భక్త జనమందార లోకేశ్వరా! శ్రీసాయిదేవా! ప్రభో పాహిమాం! పాహిమా!! పాహిమాం!! శ్రీ సాయిదేవా నామొరాలించి దీవించి మన్నించి కరుణించవా నీ పాద పద్మములన్ పూజించి తరియించి నీకీర్తినే పాడెదన్ జగత్ కళ్యాణ సంధా యకా సాయిప్రభో! విజ్ఞాన ప్రధాత అవదూత విధాత శ్రీ సాయిదేవా శ్రీ షిరిడివాసా నమస్తే! నమస్తే! నమస్తే!!!నమః



> శ్రద్ధా విశ్వాసాలతో సదా నన్ను స్మరిస్తూ నిస్వార్థంగా నన్నే సేవిస్తే మీకు కళ్యాణము శ్రేయస్సు ప్రాప్తిస్తాయి

శ్రీసాయి స్తోత్రము

(శ్రీ షిరిడీ సాయిబాబా గారికి శ్రీ గంగఘీర్ మహారాజ్ 1896 గురుపూర్ణిమనాడు క్షీరాభిషేకము చేయుచూ పఠించిన స్తోత్ర రత్నము)

శ్రీ మదఖండ మహీమండల మండలాయమాన
మహారాష్ట్ర విభాగ అహమ్మద్
నగర మండల శిఖరాయ మాన షిర్డీక్షేత్ర విభూషితస్య
ఖండోబా, మారుతి, శని, గణపతి, మహేశ్యాది దివ్య దేవాలయ
పరివేష్టిత షిరిడీ క్షేత్ర ద్వారకామాయి నివాసస్య
అత్రిసుత బోధనిధి తత్వనిధి, సకల కళ్యాణ గుణాలంకృత
సంపూర్ణ మానవావతార రూపస్య
ద్యోతమాన విశుద్ధాంబరకృత శిరోలంకార సంయుతస్య
లంబమాన చిరుచ్ఛేదనా కలిత దివ్యతేజో విభాసిత కఫ్నీ ధారికస్య
పరమ నిష్టాగరిష్ట సంకలిత నిష్టా ఓర్మినామ్న భుజాలంకృత
కక్షపాల భిక్షాపాత్ర సమేతస్య
దుష్ట శిక్షణ శిష్టరక్షణ సమవర్తి కరశోభిత
కాలదండ మన పటకా ధారితస్య
విలన ద్యమ నియమాది యోగసిద్ధ పరివేష్టిత స్వామీ, సమర్ధ
తాజుద్దీన్‌బాబా, ధునీవాల దాదా, విష్ణుదేవానంద సరస్వతీ,
అక్కల్‌కోట మహరాజ, గజానన, దివ్య దత్తావతార లీలా
పరిపాలిత దివ్య దేశ బాసమాన సాయినాథ రూపస్య
లీలావతార ఆశయ సిత్యర్థైన్యస్త విన్యస్త పాద సమాకలిత
పవిత్ర కాలి శిలా సింహాసనాధీరూఢస్య,
హే భగవతే శ్రీ సాయినాథః సుప్రసన్నో విజయతామ్ ॥

తుభ్యం నమామిస్తోత్రమ్ - శ్రీశ్రీశ్రీ చంద్రభాను సత్పతిజీ

(తుభ్యం నమామి అనగా సాయినాథా "మీకు నమస్కారం" అని అర్థం)
తుభ్యం నమామి సాయినాథాయ తుభ్యం నమామి నారాయణాయ
హే! దీనబంధూ తుభ్యం నమామి, తుభ్యం నమామి జగదీశ్వరాయ
తుభ్యం నమామి సాయినాథాయ

> గురుపాదాలయందు ఆనందప్రేమ, భక్తిలేకపోయిన యెడల మనలోని కామక్రోధ, లోభ,మోహ, మద మత్సార్యాలనే అరిషడ్వర్గాలు ఉపశమించవు.

తుభ్యం నమామి మధుసూదనాయ హే భక్తప్రాణం తుభ్యం నమామి
తుభ్యం నమామి వాసుదేవాయ తుభ్యం నమామి సాయినాథాయ
తుభ్యం నమామి సాయినాథాయ
తుభ్యం నమామి కాలాతీతాయ హే ముక్తిదాతా తుభ్యం నమామి
తుభ్యం నమామి అవధూతాయ తుభ్యం నమామి నారాయణాయ
తుభ్యం నమామి సాయినాథాయ
తుభ్యం నమామి అనంతాయ హే కృపాసాగర్ తుభ్యం నమామి
తుభ్యం నమామి జోగిరాజాయ తుభ్యం నమామి సాయినాథాయ
తుభ్యం నమామి సాయినాథాయ
తుభ్యం నమామి సచ్చిదానందాయ హే దయాసింధూ తుభ్యం నమామి
తుభ్యం నమామి జగన్నాథాయ తుభ్యం నమామి సాయినాథాయ
తుభ్యం నమామి సాయినాథాయ
తుభ్యం నమామి దత్తాత్రేయాయ హే కల్పవృక్షం తుభ్యం నమామి
తుభ్యం నమామి పరమేశ్వరాయ తుభ్యం నమామి సాయినాథాయ
తుభ్యం నమామి సాయినాథాయ
తుభ్యం నమామి సిద్ధిదాతాయ హే శాంతాకారం తుభ్యం నమామి
హే గురుమూర్తి తుభ్యం నమామి తుభ్యం నమామి సాయినాథాయ
తుభ్యం నమామి సాయినాథాయ

శ్రీసాయినాథ దశనామ స్తోత్రము

ప్రథమం సద్గురు సాయినాథ - ద్వితీయం ద్వారకామాయివాసివే
తృతీయం శ్రీదత్తావతారయ - చతుర్థం షిరిడి క్షేత్రవాసినే
పంచమం సర్వశక్తి స్వరూపాయ - షష్ఠమం శరణాగతవత్సలే
సప్తమం సర్వమతసమ్మతాయ - అష్టమం అనాధ నాధ బాంధవే
నవమం ఆరోగ్య క్షేమదాయ - దశమం కర్మధ్వంసినే
ఏతాని దశనామాని - త్రిసంధ్యం యః పఠేన్నరః
సర్వకష్ట భయాన్ముక్తో - సాయినాథ గురోకృపా !

> తెలివైన వేదాంతవిషయములు పొందు ప్రాపంచిక విషయములలో వేదాంత విషయములను కోరుకొనును.



ఓం శ్రీ సాయిరాం పంచాక్షరీ స్తోత్రమ్

ఓం పరంధామ ప్రియాయ పరమహంసాయ
భావి చరాచర బీజాయ హ్రీంకారాయ ।
నిత్యాయ నిర్మలాయ చిదానందాయ
తస్మై ఓం కారాయ సాయీశ్వరాయ ॥

ఓం సిద్ధేశ్వరాయ మహాలక్ష్మా శ్రితాయ
మహాల్సాపతి భక్తగణ సేవితాయ ।
ప్రేమానురాగ బహుపుష్ప సుపూజితాయ
తస్మై శ్రీ కారాయ సాయీశ్వరాయ ।

ఓం ఈశ్వరాయ ఈశ్వరీయశక్తి స్వరూపాయ
భక్తజన పాపకర్మ విమోచనాయ ।
సర్వభార సహాయ షిరిడీ క్షేత్రాయ
తస్మై సాకారాయ సాయీశ్వరాయ ॥

ఓం భక్తదాసుగణు మేఘశ్యామదిఘన
హేమాది పంతు భక్తసు సేవార్చితాయ ।
అంతరాత్మయ సర్వాంతరాయ
తస్మై యికారాయ సాయీశ్వరాయ ॥

ఓం సచ్చిదానంద రూపాయ నిర్గుణాయ
కోటిప్రకాశ వదనాయ నిరుపమాయ ।
భక్తజన సర్వాయ భవభయ భంజనాయ
తస్మై రాంకరాయ సాయీశ్వరాయ ॥

ఎవరి మనస్సు ఆధీనములో ఉండక చంచలంగా ఉండునోవాడు గమ్య స్థానాన్ని పొందలేడు.

శ్రీ సాయినాథ మహిమ్నాస్తోత్రము

హరిఓం! సదాసత్స్వరూపం చిదానంద కందం
జగత్సంభవస్థాన సంహార హేతుం ।
స్వభక్తేచ్ఛయా మానుషం దర్శయంతం
నమామీశ్వరం సద్గురుం సాయినాథం ॥

భవద్వాంత విధ్వంస మార్తాండ మీడ్యం
మనోవాగతీతం మునిధ్యాన గమ్యం ।
జగద్వ్యాపకం నిర్మలం నిర్గుణం త్వాం
నమా మీశ్వరం సద్గురం సాయినాథం ॥

భవాంబోధి మగ్నార్ది తానం జనానాం
స్వపాదశ్రితనాం స్వభక్తి ప్రియాణాం ।
సముద్ధారణార్థం కలౌ సంభవంతం
నమామీశ్వరం సద్గురుం సాయినాథం ॥

సదా నింబవృక్షస్య మూలాధివాసాత్
సుధా స్రావిణం తిక్తమవ్య ప్రియంతం ।
తరుం కల్పవృక్షాధికం సాధయంతం
నమామీశ్వరం సద్గురుం సాయినాథం ॥

సదా కల్పవృక్షస్య తస్యాధిమూలే
భవద్భావ బుద్ధ్యా సపర్యాది సేవాం ।
నృణాం కుర్వతాం భుక్తిముక్తి ప్రదంతం
నమామీశ్వరం సద్గురుం సాయినాథం ॥

అనేకాశృతాతర్క్య లీలావిలాసైః
సమావిష్కృ తేశాన భాస్వత్ప్రభావం ।
అహంభావ హీనం ప్రసన్నాత్మభావం
నమామీశ్వరం సద్గురుం సాయినాథం ॥

సతాం విశ్రమారామ మేవాభిరామం
సదా సజ్జనైః సంస్తుతం సన్నమద్భిః ।

గురుధ్యానాన్ని మించిన మంత్రోపదేశము ఈ జగత్తులో మరియేదియు లేదు.

జనామోదదం భక్త భద్రప్రదంతం
నమామీశ్వరం సద్గురుం సాయినాథం ॥

అజన్మాద్య మేకం పరంబ్రహ్మసాక్షాత్
స్వయం సంభవం రామమేవావతీర్ణమ్ ।
భవద్దర్శనాత్సం పునీతః ప్రభోమాహం
నమామీశ్వరం సద్గురుం సాయినాథం ॥

శ్రీసాయిశ! కపానిధేఖిలన్నృణాం సర్వార్థసిద్ధి ప్రద!
యుష్మ త్పాదరజః ప్రభావ మతులం ధాతాపి వక్తాక్షమః ।
సద్భక్త్యా శరణం కృతాంజలి పుటఃసంప్రాప్తితోస్మి ప్రభో!
శ్రీమత్సాయి పరేశ పాదకమలాన్నా న్యచ్ఛరణ్యంమమ ॥

సాయిరూపధర రాఘవోత్తమం – భక్తకామ విబుధద్రుమం ప్రభుం
మాయ యోపహత చిత్తశుద్ధియే –చింతయామ్యహమహర్నిశం ముదా ॥

శరత్సుధాంశు ప్రతిమప్రకాశం – కృపాతపత్రం తవ సాయినాథ
త్వదీయపాదాబ్జ సమాశ్రితానాం–స్వచ్ఛాయయాతాపమపాకరోతు ॥

ఉపాసనాదైవత సాయినాథ – స్తవైర్మయోపాసనినాస్తుతస్త్వం !
రమేన్మనోమే తవ పాదపంకజే – భృంగోయథాబ్జే మకరందలుబ్ధః ॥

అనేక జన్మార్జిత పాప సంక్షయో – భవేత్ భవత్పాద సరోజ దర్శనాత్
క్షమస్వసర్వానపరాధపుంజకాన్–ప్రసీద సాయీశ!గురోదయానిధే ॥

శ్రీసాయినాథ చరణామృత పూర్ణచిత్తా – స్త్వత్పాదసేవనిరతాః సతతం చభక్త్యా
సంసారజన్య దురితా ఘవినిర్గతాస్తే – కైవల్యధామా పరమం సమవాప్నువంతి
స్తోత్రమే తత్పఠేద్భక్త్యా । యోనర స్తన్మనాః సదా
సద్గురో సాయినాథస్య – కృపాపాత్రం భవేత్ ధ్రువం

సాయినాథ కృపాస్వర్ద్ర – సత్పద్య కుసుమావళిః
శ్రేయసేచ మనశ్శుద్ధే – ప్రేమ సూత్రేణ గుంఫితా ।

గోవింద సూరి పుత్రేణ – కాశీనాథాభిదాయినా
ఉపాసనీ తుపాఖ్యేన – శ్రీసాయీ గురువేర్పితా

> గురువే బ్రహ్మ, విష్ణు మహేశ్వరుల స్వరూపం అని తెలుసుకున్నవారు నిజంగా ధన్యాత్ములు.

శ్రీసాయి స్తోత్ర రత్నములు

1. సాయీ బ్రహ్మానందరసం సాయీ నామ సుధారసం
సాయీ పాదాంబుజరసం పిబ జిహ్వే నిరంతరం !

2. అఖిల మానవులకు నానంద మొనగూర్చి
రక్షించుచుండుటే దీక్ష నీకు !
సన్మార్గమును వీడి చరియించువారల
బట్టి గాపాడుటే వ్రతము నీకు !
బీదసాదలకైన పెనుబాధ తొలగించి
లేమిని బాపుటే ప్రేమ నీకు !
నియమ నిష్ఠలతోడ నిన్ను గొల్చెడివారి
గాపాడుచుండుటే ఘనత నీకు !
ఆశ్రితావన చిత్త, దయాసమేత !
షిరిడి పురవాస, సర్వేశ చిద్విలాస !
గావుమా మమ్ము, నేవేళ దేవదేవ !
సత్వగుణసాంద్ర, నిస్తంద్ర సాయిచంద్ర !

3. భక్తపరాధీన, భవబంధనాశనా
పరమపావననామ, శరణు శరణు !
పరమార్థ దర్శనా పతిత పావననామ
సర్వాంతరాత్మకా శరణు శరణు !
అమిత తేజోరూప ఆనందమయ చిత్త
సాధు రక్షణ దీక్ష శరణు శరణు !
పంకజలోచనా భవరోగభంజనా
దురితనివారణా శరణు శరణు !
శరణు శరణని నీకీర్తి చాటగంటి
పరమ పదమని నీకీర్తి జూడగంటి
నీదు పాదముల్ మది నిల్పగంటి
సత్వగుణసాంద్ర నిస్తంద్ర సాయిచంద్రా !

> నన్ను ఎవరు ఏఏయే భావాలలో ధ్యానిస్తారో నేను వారిని ఆ భావాలలోనే ఆదరిస్తాను.

4. భక్తి గొల్చిన వారి పాలిట దైవంబు
        సేవించువారల చెరగుమూట !
    ఆశ్రిత దీనజనాళి చింతామణి
        దర్శించువారల నేత్రాంజనంబు !
    చింతించువారల సంతతానందంబు
        భజియించువారల భాగ్యరాశి !
    ఆపన్న జనముల కాప్త బాంధవ్యంబు
        పూజించువారల పుణ్యఫలము !

    అనగ బేరొంది నీయండ నలరువారి
    నెన్నడును మరువని వాడవన్నమాట
    మరువజాలను మాతండ్రి మమ్ము బ్రోవు
    సత్వగుణసాంద్ర నిస్తంద్ర సాయిచంద్రా !

5. నిత్యంబు నిష్ఠతో నీ పాదపద్మంబు
        పూజించుచుండెడి పూజ్యులకును !
    నిర్మల భక్తితో నీనామ కీర్తనల్
        పఠన మొనర్చెడి పావనులకు !
    నీ చరిత్రమువిని నిన్నె స్తుతించెడి
        పాదాబ్జదాసులా భక్తులకును !
    నీ మంగళాకృతి నిరతంబు భావించి
        సంతసం బందెడి సజ్జనులకు !

    ఆయు రారోగ్యసంపద లతిశయించి
    విశ్వ సౌఖ్యంబు నిత్యంబు వెలయుగాదె
    నీదు మహిమంబులెంచంగ నెవరితరము
    సాధుసద్గుణ గుణగణ్య సాయిబాబా !

ఓం॰ షిరిడీ ప్రవేశాయ సర్వదుఃఖ హరాయ
    ద్వారకామాయి సన్నిధాయ సర్వసౌఖ్యప్రదాయ।
    సాయినామ పఠనాయ జన్మజన్మ పాపహరాయ
    సాయీశ్వరాయ సర్వదేవతారూప నమోనమః॥

నిష్కామ భావంతో అనన్య చింతనతో రాత్రింబవళ్ళు నన్నే భజించి, ధ్యానించే వారు నాలో, ఏకమవుతారు.

సంతాప సంపూర్ణ శమనోప సాయిప్రార్థన స్తోత్రము

అనాధనాధ హరయే పరమాత్మ రూపా
శ్రీకృష్ణ రామశివదత్త మరుత్సరూపా
గోదావరీ తట శ్రీషిరిడీ పురీనివాస
సంతాప సంపూర్ణ శమనే, సాయినాధా!

సర్వసన్మంగళ విభోజగధీశ్వరాయ
శ్రీమహల్సా పతింద్ర ముక్తిప్రదాత
సంసార దుఃఖ దురితిక్షయ కారకాయ
సంతాప సంపూర్ణ శమనే, సాయినాధా!

భగవత్స్వరూప సద్భక్త ప్రియాయ
దీనార్థి భక్త దురితక్షయ కారణాయ
సంసార బుద్ధిహిత, బాంధవకారణాయ
సంతాప సంపూర్ణ శమనే, సాయినాధా!

దత్తావతార! భవ దుఃఖ దవాగ్నినాశ!
పుణ్యప్రదా మునిజనస్తుత సచ్ఛరిత్ర!
దివ్యస్వరూప! సకలార్తి వినాశనాయ!
సంతాప సంపూర్ణ శమనే, సాయినాధా!

భానుప్రకాశ వదనాంచిత నిర్గుణాయ!
నానాస్వరూప ధార! నిత్యనిరంజనాయ!
నిత్యార్తభక్తజన శరణావతార రూప!
సంతాప సంపూర్ణ శమనే, సాయినాధా!

సచ్చిదానంద సమరస సంస్థాపనాయ!
సిద్ధేశ్వరాయ! శరణాగత వత్సలాయ!
ప్రణవ స్వరూప! జడ చైతన్య పరి రక్షకాయ
సంతాప సంపూర్ణ శమనే, సాయినాధా!

శ్రీనింబవృక్ష స్థితయాఖిల భక్తరక్ష
దత్తావతారా! పరిపూరిత దయానిధే!

గురూపదేశాలు ఆశ్రయించి ఆచరణ చేయడం ద్వారా సకల బాధల నుండి విముక్తి పొందగలరు.

సర్వజ్ఞ! సద్గుణ సాగర జ్ఞానమూర్తీ!
సంతాప సంపూర్ణ శమనే, సాయినాధా!

సత్కామితాయురారోగ్య ఫలప్రదాయ
షిరిడి ప్రవేశ జన దుఃఖ నివారణాయ!
సత్యస్వధర్మ పరిరక్షిత క్షేమదాయ!
సంతాప సంపూర్ణ శమనే, సాయినాధా!

(ఈ స్తోత్రము నిత్యము పఠించువారికి సంతాపము సంపూర్ణముగా నశించి దరిచేరదు)

శ్రీసాయినాథ మూలబీజ మంత్రాక్షర రక్షాస్తోత్రమ్

ఓం అత్రి సుపుత్రాయ ॥శ్రీసాయినాథ॥
ఓం ఆపద్బాంధవాయ ॥శ్రీసాయినాథ॥
ఓం ఇందిరా రమణాయ ॥శ్రీసాయినాథ॥
ఓం ఈశారాధన తత్పరాయ ॥శ్రీసాయినాథ॥
